

సిరా చుక్క

పారడైస్ అసలు కథ —
DNT చరిత్ర గర్జన

1. DNT జాతుల చరిత్ర నెత్తుటి గింజలపై మొలిచిన పోరాట గాథ.
2. సంచారం చేసినా స్వేచ్ఛ కోసం, దేశం కోసం నిలబడిన సమాజాల కథ ఇది.
3. బ్రిటిష్ పాలనలో 1871 Criminal Tribes Act కింద అనేక సమాజాలకు "Criminal Tribes" ముద్ర పడింది.
4. పుట్టుకకే నేరపు ముద్ర వేసిన ఆ చీకటి చరిత్ర తరతరాల బాధగా మిగిలింది.
5. అడవి దారులు, దుమ్ము బాటలే మా పూర్వీకుల చరిత్ర పుటలయ్యాయి.
6. 1952లో ఆ చట్టం రద్దయినా, ఆ మచ్చల ప్రభావం ఒక్కరోజులో చెరిగిపోలేదు.
7. DNT చరిత్ర పుస్తకాల అంచుల్లో కాదు—ఈ నేల పోరాటాల మధ్య ఉంది.
8. మా పూర్వీకుల త్యాగాలు, ప్రతిఘటనలు చరిత్రలో సరైన స్థానం పొందాలి.
9. "పారడైస్" వంటి సినిమాలు DNT సమాజాల చరిత్రపై కొత్త చర్చకు అవకాశం కల్పిస్తున్నాయి.
10. మా చరిత్రను చదివితే పుస్తకానికే పూనకం రావాలి; మా స్వరం వింటే చరిత్ర మేల్కోవాలి.
11. ఇది కేవలం సంచార జాతుల కథ కాదు—గుర్తింపు, గౌరవం కోసం సాగుతున్న జీవన గాథ.
12. DNT చరిత్రను గుర్తించాలి— మా పూర్వీకుల పోరాటానికి న్యాయం చేయాలి!

జై DNT! జై భారత్!

సారంగి శివ.

ప్రజా వాయిస్

PRAJA VOICE
ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

WWW.PRAJAVOICE.IN

సంపుటి: 02 | సంచిక: 72 | ఎడిటర్: మేనం శ్యామ్ | బుధవారం 30-09-2026 | పేజీలు: 10

తెలంగాణలో బీజేపీ వెయ్యి రోజులు..
లోక్‌సభ బలం నుంచి స్థానిక పోరాటం వరకు

- బండి సంజయ్ నుంచి కిషన్‌రెడ్డి.. రామచందర్‌రావు వరకు నాయకత్వ మార్పులు
- 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 8 స్థానాల్లో విజయం
- 2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 స్థానాలకు పెరిగిన బలం
- 2026 మున్సిపల్ ఎన్నికల్లో 320 వార్డులు
- రాష్ట్రస్థాయి సంస్థాగత బలమే ముందున్న ప్రధాన సవాలు





ప్రజా వాయిస్, హైదరాబాద్: తెలంగాణలో బీజేపీ రాజకీయ ప్రయాణం వెయ్యి రోజుల్లో పలు మలుపులు తిరిగింది. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బండి సంజయ్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై దూకుడైన పోరాటంతో పార్టీ క్షేత్రస్థాయిలో తన రాజకీయ ప్రాబల్యాన్ని పెంచుకుంది. అయితే ఎన్నికలకు ఐదు నెలల ముందు 2023 జూలైలో బండి సంజయ్ స్థానంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. అనంతరం 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాలు గెలుచుకోగా.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 స్థానాలను కైవసం చేసుకుని మరో కీలక మలుపు తీసుకుంది.

బండి సంజయ్ హయాంలో దూకుడు

2023 మధ్య నాటికి తెలంగాణలో బీజేపీ గణనీయమైన రాజకీయ శక్తిగా ఎదిగింది. బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంతో పాటు బీఆర్ఎస్ ప్రభుత్వంపై దూకుడైన విమర్శలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు, నిరసనలు, వివిధ ప్రజా సమస్యలపై ఆందోళనలతో పార్టీకి ప్రత్యేక రాజకీయ గుర్తింపు వచ్చింది.అయితే అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు నాయకత్వ మార్పు జరిగింది. బండి సంజయ్‌ను తప్పించి కిషన్‌రెడ్డికి రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పగించడంపై అప్పట్లో పార్టీలో, రాజకీయ వర్గాల్లో చర్చ జరిగింది. ఈ మార్పు ఎన్నికల వ్యూహంపై ప్రభావం చూపిందన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమయ్యాయి. అయితే 2023 అసెంబ్లీ ఫలితాలను ఒక్క నాయకత్వ మార్పుతోనే వివరించడం సాధ్యం కాదు.

2023లో 8 అసెంబ్లీ స్థానాలు

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 స్థానాలు గెలుచుకుంది. 119 స్థానాల అసెంబ్లీలో ఈ సంఖ్య పరిమితమైనదే అయినప్పటికీ.. రాష్ట్రంలో పార్టీకి ఉన్న ఓటు ఆధారాన్ని ఈ ఫలితం వెల్లడించింది. మరోవైపు బండి సంజయ్ కరీంనగర్ నుంచి ఎమ్మెల్యేగా కాకుండా ఎంపీగా తన రాజకీయ ప్రాధాన్యాన్ని కొనసాగించారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం బీజేపీ తన పార్లమెంట్ బలంపై దృష్టి సారించింది. రాష్ట్ర రాజకీయాల్లో పార్టీకి ఉన్న ఓటు మద్దతును తదుపరి ఎన్నికల్లో మరింత విస్తరించాలనే లక్ష్యంతో ముందుకు సాగింది.

లోక్‌సభలో 8 స్థానాలకు పెరిగిన బలం

2024 లోక్‌సభ ఎన్నికలు తెలంగాణ బీజేపీకి మరో కీలక ఘట్టంగా నిలిచాయి. 2019లో నాలుగు స్థానాల్లో గెలిచిన పార్టీ.. 2024లో ఆ సంఖ్యను 8కి పెంచుకుంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, సికింద్రాబాద్ స్థానాలను నిలబెట్టుకోవడంతో పాటు మల్కాజిగిరి, చేవెళ్ల, మెదక్, మహబూబ్‌నగర్ స్థానాలను కూడా గెలుచుకుంది.లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రాష్ట్రవ్యాప్తంగా బీజేపీకి ప్రత్యేకమైన ఓటు మద్దతు ఉన్నట్లు చూపించాయి. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఓటు బలాన్ని అసెంబ్లీ, స్థానిక సంస్థల స్థాయిలోనూ కొనసాగించడం పార్టీకి తదుపరి సవాలుగా మారింది.

మిగతా 2లో

తెలంగాణలో విద్యుత్ వినియోగం రికార్డు

- 12,044 మెగావాట్ల గరిష్ట డిమాండ్
- టీజీఎస్పీడీసీఎల్ చరిత్రలోనే అత్యధిక డిమాండ్
- గత రికార్డును అధిగమించిన విద్యుత్ అవసరం
- గ్రేటర్ హైదరాబాద్‌లో 4,072 మెగావాట్ల గరిష్ట డిమాండ్
- రాష్ట్రవ్యాప్తంగా 19,133 మెగావాట్ల పీక్ డిమాండ్
- పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా నెట్‌వర్క్ బలోపేతం



ప్రజా వాయిస్, హైదరాబాద్: తెలంగాణలో విద్యుత్ వినియోగం సరికొత్త గరిష్ట స్థాయికి చేరింది. తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం 3.52 గంటలకు 12,044 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైంది. సంస్థ చరిత్రలో ఇదే అత్యధిక డిమాండ్ అని అధికారులు వెల్లడించారు. గృహ, వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో పెరిగిన విద్యుత్ అవసరాల కారణంగా డిమాండ్ భారీగా పెరిగినట్లు తెలిపారు.

216 మెగావాట్లు పెరిగిన డిమాండ్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో ఇంతకుముందు అత్యధికంగా 11,828 మెగావాట్ల డిమాండ్ నమోదైంది. ఈ నెల 11న మధ్యాహ్నం 12.44 గంటలకు ఈ గరిష్ట డిమాండ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. తాజాగా 12,044 మెగావాట్లకు చేరడంతో పాత రికార్డు మరో 216 మెగావాట్లతో

మిగతా 2లో

మంత్రి పదవి పోయిందని బాధ లేదు

- వరంగల్ అభివృద్ధిపైనే దృష్టి: కొండా సురేఖ
- మంత్రి పదవి ఉంటే రాష్ట్రస్థాయిలో సేవ చేసే అవకాశం
- ఇక వరంగల్ నియోజకవర్గ అభివృద్ధిపైనే దృష్టి
- కార్పొరేషన్ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలే లక్ష్యమని వ్యాఖ్య
- అనుచరుల జోలికి వస్తే ఊరుకోబోమని హెచ్చరిక
- వరంగల్ అభివృద్ధిపై బీజేపీ నేతలకు సవాల్

2లో



కేటీఆర్‌పై కవిత తీవ్ర వ్యాఖ్యలు

- 'నాతో పెట్టుకోకు' అంటూ హెచ్చరిక
- కేసీఆర్‌ను కేటీఆర్ తప్పుపట్టడంపై కవిత ప్రశ్నలు
- గుంటనక్క మైండ్‌గేమ్‌లో పడ్డారంటూ విమర్శలు
- ఫామ్‌హౌస్‌లు, అనుమతులు, క్విడ్ ప్రో కోపై ఆరోపణలు
- పార్టీ వైఫల్యాలను కేసీఆర్‌పై మోపుతున్నారని వ్యాఖ్య
- ఆధారాలతోనే మాట్లాడుతున్నానంటూ కవిత స్పష్టీకరణ



నన్ను సస్పెండ్ చేశారు.. మరి కేటీఆర్ మాటలేంటి?

ప్రజా వాయిస్, హైదరాబాద్: బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను ఉద్దేశించి తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఓ వ్యక్తి మైండ్‌గేమ్‌లో పడి పార్టీ అధినేత కేసీఆర్‌ను తప్పుపడుతున్నారని ఆరోపించారు. కేటీఆర్ ఇటీవల కేసీఆర్ తీసుకున్న కొన్ని నిర్ణయాలను బహిరంగంగా తప్పుపట్టడంపై ఆమె ప్రశ్నలు సంధించారు. కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో తాను ఓ వ్యక్తిని విమర్శించిన కొద్ది గంటల్లోనే పార్టీ నుంచి సస్పెండ్ చేశారని కవిత గుర్తు చేశారు. అదే వ్యక్తితో సన్నిహితంగా ఉంటూ పార్టీ అధినేత తీరుతోనే పార్టీకి నష్టం జరిగిందని కేటీఆర్ బహిరంగంగా వ్యాఖ్యానించడం పార్టీ వ్యతిరేక చర్య కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ను, ఆయన విధానపరమైన నిర్ణయాలను బహిరంగంగా తప్పుపట్టడంపైనా ఆమె నిలదీశారు

మిగతా 2లో

ఎస్ఆర్ నగర్ ఓయో హోటల్‌లో మహిళ హత్య

- ప్రియుడి కోసం పోలీసుల గాలింపు
- గోకుల్ ప్రైడ్ హోటల్‌లో శిరీష మృతదేహం
- రక్తపు గాయాలతో మంచంపై విగతజీవిగా గుర్తింపు
- ఆమెతో వచ్చిన శ్రీనివాస్ పరారీ
- పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయడమే కారణమా?
- సీసీటీవీ, హోటల్ రికార్డుల ఆధారంగా దర్యాప్తు

2లో



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ ఫోకస్

- అధిష్ఠానానికి ఆరుగురి పేర్లు
- రెండు స్థానాలకు ముగ్గురి చొప్పున పేర్లు
- సామాజిక సమీకరణాల ఆధారంగా కసరత్తు
- ఏఐసీసీ ఖరారు చేయనున్న తుది అభ్యర్థులు
- నవంబర్ 6 వరకు పట్టభద్రుల ఓటరు నమోదు
- డిసెంబర్ 30న తుది ఓటరు జాబితా



ప్రజా వాయిస్, హైదరాబాద్:తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల సందడి మొదలైంది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ కసరత్తు ముమ్మరం చేసింది. టీపీసీసీ ఒక్కో స్థానానికి ముగ్గురి చొప్పున మొత్తం ఆరుగురి పేర్లతో జాబితాను సిద్ధం చేసి ఏఐసీసీ అధిష్ఠానానికి పంపించినట్లు తాజా సమాచారం. తుది నిర్ణయం అధిష్ఠానం తీసుకోనుంది.

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్‌పై ముగ్గురి పేర్లు

ఈ స్థానానికి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, సామా రామ్మోహన్‌రెడ్డి, గౌరీ సతీష్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. సామాజిక సమీకరణాలతో పాటు పార్టీతో అనుబంధం, స్థానిక పరిచయాలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని జాబితా రూపొందించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ స్థానానికి అభ్యర్థి ఎంపిక బాధ్యతను మంత్రి దామోదర రాజనర్సింహకు అప్పగించినట్లు సమాచారం.

వరంగల్-ఖమ్మం-నల్గొండకు ముగ్గురు

వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ప్రస్తుత ఆర్టీఐ కమిషనర్ పీవీ శ్రీనివాస్, సూర్యాపేటకు చెందిన సర్వోత్తమ్‌రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ స్థానానికి అభ్యర్థి ఎంపిక ప్రక్రియను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యవేక్షిస్తున్నట్లు వార్తా కథనాలు పేర్కొంటున్నాయి.

ఓటరు నమోదుకు కొత్తగా దరఖాస్తు

ఇదిలా ఉండగా రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు కొత్త ఓటరు జాబితా తయారీ ప్రక్రియ ప్రారంభమైంది. నవంబర్ 1, 2026ను అర్హత తేదీగా నిర్ణయించారు. అర్హులైన

మిగతా 2లో

మద్దూరులో ఇళ్ల కూల్చివేతలపై హరీశ్‌రావు ఫైర్

- రేవంత్‌ను నిలదీత
- పేదల ఇళ్లపై బుల్డోజర్లు ఎందుకంటూ ప్రశ్న
- నోటీసులు లేకుండా కూల్చివేతలు చేశారంటూ ఆరోపణ
- న్యాయస్థానాల తీర్పులను పట్టించుకోవడం లేదని విమర్శ
- బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్
- పునరావాసం కల్పించాలని ప్రభుత్వానికి సూచన

2లో



ఎస్ఆర్ నగర్ ఓయో హోటల్‌లో మహిళ హత్య

ప్రజా వాయిస్, హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్‌లో ఓయో హోటల్‌లో మహిళ హత్య కలకలం రేపింది. గోకుల్ ప్లైడ్ ఓయో హోటల్‌లోని 103వ నంబర్ గదిలో వికారాబాద్ జిల్లా ధరూర్ ప్రాంతానికి చెందిన శిరీష రక్తపు గాయాలతో మంచంపై విగతజీవిగా కనిపించింది. ఆమెతో కలిసి హోటల్‌కు వచ్చిన శ్రీనివాస్ కనిపించకుండా పోవడంతో పోలీసులు అతడిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

రెండు రోజుల క్రితం హోటల్‌కు..

పోలీసుల దర్యాప్తు ప్రకారం.. రెండు రోజుల క్రితం శిరీష, శ్రీనివాస్ హోటల్‌కు వచ్చినట్లు గుర్తించారు. గదిని 'సి. గణేష్' పేరుతో బుక్ చేసినట్లు సమాచారం. మంగళవారం ఉదయం గది తలుపులు తెరుచుకోకపోవడంతో హోటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల సమక్షంలో మరో తాళంతో గది తెరిచి చూడగా శిరీష మృతదేహం కనిపించింది.

మృతురాలి గుర్తింపులో గందరగోళం

గదిలో లభించిన ఆధార్ కార్డులో ఆమె పేరు దుర్గగా ఉండగా.. గతంలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందిన రికార్డుల్లో శిరీషగా పేరు నమోదై ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించిన అనంతరం ఆమెను వికారాబాద్ జిల్లా ధరూర్ ప్రాంతానికి చెందిన శిరీషగా గుర్తించినట్లు సమాచారం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

విడాకుల అనంతరం ఒంటరిగా జీవనం

కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. శిరీషకు 2013లో వివాహం జరిగింది. 2016లో భర్తతో విడాకులు తీసుకుని వేరుగా ఉంటోంది. హైదరాబాద్‌లోని ఓ కస్టమర్ కేర్ కేంద్రంలో పనిచేస్తున్న ఆమెకు తాండూరు మండలం ఓబులాపూర్‌కు చెందిన అవుసలపల్లి శ్రీనివాస్‌తో పరిచయం ఏర్పడినట్లు తెలుస్తోంది.

పెళ్లి చేసుకుంటానని నమ్మించి..

శ్రీనివాస్ తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి తరచూ వెంట తీసుకెళ్లేవాడని పోలీసులు అనుమానిస్తున్నారు. రెండు రోజుల క్రితం ఇద్దరూ ఇంటి నుంచి హైదరాబాద్‌కు వచ్చి ఎస్ఆర్ నగర్‌లోని ఓయో హోటల్‌లో బస చేసినట్లు సమాచారం. గదిలో మద్యం సేవించిన ఆనవాళ్లతో పాటు ఆహారం మధ్యలోనే వదిలేసినట్లు పోలీసులు గుర్తించారు.

గొడవే హత్యకు కారణమా?

పెళ్లి చేసుకోవాలని శిరీష ఒత్తిడి చేయడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగి ఉండవచ్చని, ఆ క్రమంలోనే శ్రీనివాస్ ఆమెపై దాడి చేసి హత్య చేసి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నట్లు సమాచారం. అయితే హత్యకు అసలు కారణం దర్యాప్తు పూర్తయిన తర్వాతే తేలనుంది.

శ్రీనివాస్ కోసం ప్రత్యేక బృందాల గాలింపు

శిరీషతో కలిసి హోటల్‌కు వచ్చిన శ్రీనివాస్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అతడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. హోటల్ సీసీటీవీ దృశ్యాలను పరిశీలించడంతో పాటు శ్రీనివాస్ ఎప్పుడు బయటకు వెళ్లాడు, ఏ మార్గంలో వెళ్లాడు, ఎవరినైనా సంప్రదించాడా అనే వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

హోటల్ నిర్వహణపైనా దృష్టి

మరోవైపు గోకుల్ ప్లైడ్ హోటల్‌లో నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు జరుగుతున్నాయంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు. హోటల్ పరిసరాల్లో అనుమానాస్పద వస్తువులు కనిపిస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. అతిథుల వివరాల నమోదు, గుర్తింపు పత్రాల తనిఖీ, హోటల్ నిర్వహణకు సంబంధించిన అంశాలపైనా పోలీసులు దృష్టి సారించినట్లు సమాచారం.

తెలంగాణలో విద్యుత్ వినియోగం రికార్డు

అధిగమించబడింది.వినియోగం ఒక్కసారిగా పెరిగినప్పటికీ.. ముందస్తు చర్యలతో సరఫరా వ్యవస్థను సిద్ధంగా ఉంచడంతో పెద్దగా సాంకేతిక అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా కొనసాగినట్లు సంస్థ తెలిపింది.

గ్రేటర్ హైదరాబాద్‌లోనూ భారీ డిమాండ్

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనూ విద్యుత్ వినియోగం గణనీయంగా నమోదవుతోంది. సెప్టెంబర్ 29న సాయంత్రం 6.42 గంటలకు 4,072 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైంది. అదే రోజు జీహెచ్ఎంసీ పరిధిలో 82.89 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది.అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటివరకు అత్యధిక డిమాండ్ మే 22న నమోదైంది. ఆ రోజు సాయంత్రం 3.33 గంటలకు 4,782 మెగావాట్ల పీక్ డిమాండ్ నమోదవగా.. 101.07 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా 19,133 మెగావాట్ల డిమాండ్

తెలంగాణ ట్రాన్స్‌కో రాష్ట్ర భార విద్యుత్ పంపిణీ కేంద్రం గణాంకాల ప్రకారం.. సెప్టెంబర్ 29న మధ్యాహ్నం 12.56 గంటలకు రాష్ట్రంలో 19,133 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదైంది. అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా 326.70 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో ఇప్పటివరకు అత్యధికంగా 19,543 మెగావాట్ల డిమాండ్ సెప్టెంబర్ 9న ఉదయం 10.41 గంటలకు నమోదైనట్లు అధికారులు తెలిపారు.

వ్యవసాయ అవసరాలతో పెరుగుతున్న వినియోగం

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అవసరాల కోసం విద్యుత్ వినియోగం పెరుగుతోంది. వరి సహా వివిధ పంటల సాగు, నీటిపారుదల అవసరాల కారణంగా విద్యుత్ డిమాండ్ అధికంగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వ్యవసాయ రంగానికి అవసరమైన విద్యుత్‌ను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణతో సరఫరా వ్యవస్థను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో గృహ, వాణిజ్య అవసరాలతో పాటు పారిశ్రామిక కార్యకలాపాలు, సమాచార సాంకేతిక సంస్థలు, ఇతర వ్యాపార సంస్థల కారణంగా విద్యుత్ వినియోగం పెరుగుతోంది.

భవిష్యత్ అవసరాలకు మౌలిక వసతుల బలోపేతం

పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్‌స్టేషన్ల సామర్థ్యాన్ని పెంచడం, విద్యుత్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, ప్రసార–పంపిణీ వ్యవస్థలను ఆధునీకరించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులు తెలిపారు.రాబోయే రోజుల్లో సమాచార సాంకేతిక కేంద్రాలు, డేటా కేంద్రాలు, పారిశ్రామిక కారిడార్లు, మెట్రో విస్తరణ, వ్యవసాయం, పట్టణీకరణ కారణంగా విద్యుత్ అవసరాలు మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి అనుగుణంగా మౌలిక వసతులను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యం

పెరుగుతున్న విద్యుత్ అవసరాలను ముందస్తు ప్రణాళిక, నెట్‌వర్క్ బలోపేతం, సమర్థవంతమైన నిర్వహణ ద్వారా తీర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు టీజీఎన్‌పీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయ, నిరంతరాయ విద్యుత్ అందించడమే లక్ష్యమని చెప్పారు.తెలంగాణలో గృహ, వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో.. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం కీలకంగా మారింది.

తెలంగాణలో బీజేపీ వెయ్యి రోజులు..

లోక్‌సభ బలం నుంచి స్థానిక పోరాటం వరకు

మళ్లీ నాయకత్వ మార్పు

2025 జూలైలో ఎన్.రామచందర్‌రావు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో కిషన్‌రెడ్డి స్థానంలో కొత్త నాయకత్వం బాధ్యతలు చేపట్టింది. అంటే వెయ్యి రోజుల వ్యవధిలో రాష్ట్ర బీజేపీకి రెండుసార్లు అధ్యక్ష మార్పు జరిగింది.బండి సంజయ్, కిషన్‌రెడ్డి, రామచందర్‌రావు ముగ్గురి రాజకీయ నేపథ్యాలు, నాయకత్వ శైలులు వేర్వేరు. నాయకత్వ మార్పులు జరిగినా పార్టీ సంస్థాగత కార్యక్రమాల్లో నిరంతరత్వం కొనసాగించడం కీలకంగా మారింది.

స్థానిక సంస్థల ఫలితాల్లో అంతరం

2026లో జరిగిన మున్సిపల్ ఎన్నికలు బీజేపీకి మరో ముఖ్యమైన రాజకీయ సంకేతాన్ని ఇచ్చాయి. అందుబాటులో ఉన్న రాష్ట్ర ఎన్నికల సంఘం గణాంకాల ప్రకారం మొత్తం 2,996 వార్డుల ఫలితాల్లో కాంగ్రెస్ 1,526, బీఆర్ఎస్ 772, బీజేపీ 320 వార్డులు గెలుచుకున్నాయి.2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 స్థానాలు గెలిచిన బీజేపీ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో 320 వార్డులకే పరిమితం కావడం ద్వారా పార్లమెంట్ స్థాయి ఓటు బలాన్ని స్థానిక సంస్థల స్థాయిలోకి తీసుకురావాల్సిన అవసరాన్ని ఈ ఫలితాలు సూచిస్తున్నాయి.

కేంద్ర నాయకత్వం.. రాష్ట్రస్థాయి బలం

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా జాతీయ నాయకుల ప్రచారం బీజేపీకి రాష్ట్రంలో విస్తృత ప్రచార సామర్థ్యాన్ని కల్పిస్తోంది. అయితే అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండే స్థానిక నాయకత్వం, క్షేత్రస్థాయి



కార్యకర్తల వ్యవస్థ కీలకంగా మారుతుంది.లోక్‌సభ ఎన్నికల్లో కనిపించిన ఓటు మద్దతును గ్రామస్థాయి, వార్డు స్థాయి రాజకీయ బలంగా మార్చుకోవాల్సిన అవసరం బీజేపీ ముందుంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసే నాయకత్వాన్ని బలోపేతం చేయడం పార్టీకి ముఖ్యమైన అంశంగా మారింది.

కాంగ్రెస్‌పై పోరాటానికి పదును

2026లో బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ప్రజా సమస్యలను కేంద్రంగా చేసుకుని ఆందోళనలు నిర్వహిస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు బీమా, రైతుల సమస్యలు వంటి అంశాలపై నిరసనలు చేపట్టింది. సెప్టెంబర్‌లో 48 గంటల నిరాహార దీక్ష, ధర్నా కార్యక్రమాలు నిర్వహించింది. రైతుల బీమా అంశంపై ట్రాక్టర్లతో అసెంబ్లీకి వెళ్లేందుకు కూడా ప్రయత్నించింది.సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించడం, తెలంగాణ చరిత్రకు సంబంధించిన అంశాలను రాజకీయ అజెండాలోకి తీసుకురావడం ద్వారా రాష్ట్ర సమస్యలపై తన రాజకీయ ప్రాతిపదికను విస్తరించే ప్రయత్నం చేస్తోంది.

బీఆర్ఎస్ బలహీనతతో మారిన రాజకీయ సమీకరణాలు

అసెంబ్లీ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ ప్రతిపక్షంలోకి వెళ్లడం, ఆ పార్టీ పునర్నిర్మాణ దశలో ఉండటం తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ ప్రతిపక్షంగా ఎదిగే ప్రయత్నాన్ని బీజేపీ కొనసాగిస్తోంది.అయితే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా నిలవడానికి కేవలం ప్రభుత్వ వ్యతిరేకత సరిపోదు. రాష్ట్ర సమస్యలపై నిరంతర పోరాటంతో పాటు నియోజకవర్గ స్థాయిలో సంస్థాగత నిర్మాణం, స్థానిక నాయకత్వం, కేడర్ విస్తరణ కూడా అవసరమనే చర్చ రాజకీయ వర్గాల్లో ఉంది.

ముందున్న రెండేళ్లు కీలకం

బండి సంజయ్ నుంచి కిషన్‌రెడ్డి.. కిషన్‌రెడ్డి నుంచి రామచందర్‌రావు వరకు జరిగిన నాయకత్వ మార్పులు, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 8 స్థానాలు, 2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 స్థానాల విజయం, 2026 మున్సిపల్ ఎన్నికల్లో 320 వార్డుల ఫలితాలు తెలంగాణ బీజేపీ ప్రయాణంలోని వివిధ దశలను చూపిస్తున్నాయి.ఇక ముందున్న కాలంలో లోక్‌సభ స్థాయిలో ఉన్న ఓటు మద్దతును అసెంబ్లీ, స్థానిక సంస్థల స్థాయిలోకి తీసుకురావడం, రాష్ట్రవ్యాప్తంగా నాయకత్వాన్ని బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాన్ని కొనసాగించడం బీజేపీకి కీలకంగా మారనుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య కొనసాగుతున్న రాజకీయ పోటీలో తనకు ఉన్న స్థానం మరింత విస్తరించుకోవడానికి పార్టీ ఎలాంటి సంస్థాగత వ్యూహాన్ని అమలు చేస్తుందన్నది రానున్న కాలంలో స్పష్టమవుతుంది.

మద్దూరులో ఇళ్ల కూల్చివేతలపై హరీశ్‌రావు ఫైర్

ప్రజా వాయిస్, హైదరాబాద్:కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరులో పేదల ఇళ్ల కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నిలదీశారు. రాత్రికి రాత్రే బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేస్తున్నారని ఆరోపిస్తూ సామాజిక మాధ్యమం వేదికగా ప్రభుత్వంపై విమర్శలు చేశారు. మద్దూరులో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఇళ్లు, దుకాణాల కూల్చివేతలు జరుగుతున్నట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి.

'కొడంగల్ బిడ్డను' అంటూ ప్రశ్న

'కొడంగల్ బిడ్డను' అని చెప్పుకొనే రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గ ప్రజల ఇళ్లనే కూల్చివేయడం ఏంటని హరీశ్‌రావు ప్రశ్నించారు. కనీస నోటీసులు ఇవ్వకుండా, పోలీసులను ఉపయోగించి కూల్చివేతలు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు.

బాధితులకు పరిహారం ఇవ్వాలి

దశాబ్దాలుగా ఇళ్లలో నివసిస్తున్న నిరుపేదలను అర్ధరాత్రి రోడ్డున పడేయడం సరికాదని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు తక్షణమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి న్యాయమైన పరిహారం, మెరుగైన పునరావాసం కల్పించాలని కోరారు.

భూసేకరణ చట్టం ప్రకారం చర్యలు

భూసేకరణ, పునరావాసం, పునరుద్ధరణ చట్టం–2013 ప్రకారం బాధితులకు పరిహారం, పునరావాసం కల్పించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల కూల్చివేతలపై బీఆర్ఎస్ పక్షాన తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తూ బాధితులకు అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు.

కథువాలో సీఐఎస్ఎఫ్ క్యాంప్‌లో కాల్పులు

.. నలుగురు మృతి

*** సహచరులపై హెడ్ కానిస్టేబుల్ కాల్పులు**

*** ఏకే-47తో ఒక్కసారిగా కాల్పులు**

*** నలుగురు సీఐఎస్ఎఫ్ సిబ్బంది మృతి**

*** వాగ్వాదమే కారణమని ప్రాథమిక సమాచారం**

*** ఘటనపై పోలీసు, సీఐఎస్ఎఫ్ దర్యాప్తు**

ప్రజా వాయిస్, జమ్ముకశ్మీర్:జమ్ముకశ్మీర్‌లోని కథువాలో సీఐఎస్ఎఫ్ క్యాంప్‌లో కాల్పుల ఘటన కలకలం రేపింది. సీఐఎస్ఎఫ్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ అబ్దేష్ కుమార్ తన సహచరులపై ఏకే–47తో కాల్పులు జరిపినట్లు సమాచారం. ఈ ఘటనలో నలుగురు సీఐఎస్ఎఫ్ సిబ్బంది మృతి చెందారు.

వాగ్వాదం తర్వాత కాల్పులు

కథువాలోని సేవా–2 జలవిద్యుత్ ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన సీఐఎస్ఎఫ్ క్యాంప్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. విధుల్లో ఉన్న అబ్దేష్ కుమార్‌కు సహచర సిబ్బందితో వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది. అనంతరం అతడు ఒక్కసారిగా తుపాకీతో కాల్పులు ప్రారంభించినట్లు సమాచారం.

మృతుల్లో అధికారి సహా నలుగురు

కాల్పుల్లో అసిస్టెంట్ కమాండెంట్ స్థాయి అధికారి అంకిత్ కుమార్ పాండే, ఎస్ఐ లక్ష్మణ్ సింగ్, కానిస్టేబుళ్లు సంజయ్ కుమార్, మహమ్మద్ రఫీ మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.

రెండు దర్యాప్తులు

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మరోవైపు ఘటనపై సీఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు కూడా అంతర్గత విచారణ చేపట్టారు. కాల్పులకు దారితీసిన పరిస్థితులపై వివరాలు సేకరిస్తున్నారు.

కేటీఆర్‌పై కవిత తీవ్ర వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

ఫామ్‌హౌస్‌లు..

అనుమతులపై ఆరోపణలు

కేటీఆర్‌ను ఉద్దేశించి ఫామ్‌హౌస్‌లు, అనుమతులు, ఆంధ్రా మిత్రులకు ప్రయోజనాలు, క్విడ్ ప్రో కో వ్యవహారాలను కవిత ప్రస్తావించారు. బీఆర్ఎస్ నష్టానికి సంబంధించి పార్టీ అంతర్గత వైఫల్యాలను కేసీఆర్‌పై మోపుతున్నారని ఆమె ఆరోపించారు. అయితే ఇవి కవిత చేసిన రాజకీయ ఆరోపణలేనని, వాటిపై సంబంధిత వ్యక్తుల వివరణలు లేదా అధికారిక నిర్ధారణలు వేర్వేరుగా ఉండొచ్చని గమనించాల్సి ఉంది.

'కూర్చున్న కొమ్మనే నరుక్కుంటున్నావ్'

కేటీఆర్ ఓ వ్యక్తి మైండ్‌గేమ్‌లో పడి కేసీఆర్‌ను తప్పుపడుతున్నారని కవిత వ్యాఖ్యానించారు. పార్టీలో జరిగిన వైఫల్యాలను, తమ చేతకానితనాన్ని బీఆర్ఎస్ అధినేతపై మోపుతున్నారని విమర్శించారు. ఇలా చేయడం చివరకు బీఆర్ఎస్‌కే నష్టం కలిగించే పరిస్థితికి దారితీస్తుందని ఆమె అన్నారు.

బీఆర్ఎస్ సమావేశంపైనా విమర్శలు

ఇటీవల జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో ఓ రైతు ఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలో అతడి భార్యను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని కవిత ఆరోపించారు. సహాయం కోసం వచ్చిన ఓ మహిళను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో ఆమె తల్లిని కూడా అవమానించారని పేర్కొన్నారు. పార్టీ నాయకుల ప్రజలతో వ్యవహరించే తీరుపై ఈ ఘటనలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని ఆమె అన్నారు.

నిమజ్జనోత్సవంలో సామాజిక మాధ్యమాల ప్రచారంపైనా

ఇటీవల జరిగిన గణేశ్ నిమజ్జనోత్సవాన్ని కూడా కవిత ప్రస్తావించారు. నిమజ్జన సమయంలో ఎంతమంది సామాజిక మాధ్యమాల ప్రభావశీలులను బతిమాలుకున్నారో గణేశ్ మహారాజుకు, వారి అంతరాత్మకు తెలుసని వ్యాఖ్యానించారు. తాను ఎవరో చెప్పిన మాటలు విని మాట్లాడే వ్యక్తిని కాదని.. నిర్దిష్ట ఆధారాలతోనే మాట్లాడుతానని కవిత స్పష్టం చేశారు.

'నాతో పెట్టుకోకు'

తన వ్యాఖ్యలకు ఆధారాలు ఉన్నాయని చెబుతూ కేటీఆర్‌ను ఉద్దేశించి కవిత చివరగా 'నాతో పెట్టుకోకు' అంటూ హెచ్చరించారు. కేటీఆర్, కవిత మధ్య కొనసాగుతున్న బహిరంగ విమర్శల నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చకు దారితీశాయి.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ ఫోకస్

పట్టభద్రులు సవరించిన ఫారం–18 ద్వారా నవంబర్ 6లోగా దరఖాస్తు చేసుకోవాలి. గత జాబితాలో పేరున్న వారు కూడా కొత్తగా దరఖాస్తు చేయాల్సిందేనని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు.

డిసెంబర్ 30న తుది జాబితా

నవంబర్ 20న ముసాయిదా ఓటరు జాబితా ముద్రణ పూర్తికాగా, నవంబర్ 25న ముసాయిదా జాబితాను ప్రకటించనున్నారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌లు స్వీకరిస్తారు. వాటిని డిసెంబర్ 25లోగా పరిష్కరించిన అనంతరం డిసెంబర్ 30న తుది ఓటరు జాబితాను ప్రకటించనున్నారు.

మార్చి 2027లో పదవీకాలం ముగింపు

మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్, వరంగల్–ఖమ్మం–నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల ప్రస్తుత సభ్యుల పదవీకాలం 2027 మార్చిలో ముగియనుంది. దీంతో కాంగ్రెస్‌తో పాటు ఇతర రాజకీయ పార్టీలు కూడా ఓటరు నమోదు, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ఏర్పాట్లపై దృష్టి సారిస్తున్నాయి.

మంత్రి పదవి పోయిందని బాధ లేదు

ప్రజా వాయిస్, వరంగల్: తనకు మంత్రి పదవి పోయినందుకు బాధగా లేదని ఎమ్మెల్యే కొండా సురేఖ అన్నారు. మంత్రిగా ఉంటే రాష్ట్రస్థాయిలో సేవ చేసే అవకాశం ఉండేదని, ప్రస్తుతం వరంగల్ నియోజకవర్గంపై మరింత దృష్టి సారించి అభివృద్ధి చేసే అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. మంగళవారం వరంగల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు.

నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా

ఇకపై వరంగల్ నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కొండా సురేఖ తెలిపారు. రానున్న వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలను గెలుచుకోవడమే తమ లక్ష్యమని చెప్పారు.

బీఆర్ఎస్ నేతలపై విమర్శలు

తమ అనుచరులపై ఈగ వాలినా ఊరుకోబోమని కొండా సురేఖ హెచ్చరించారు. ఇటీవల ఎంజీఎం ఆసుపత్రి వద్ద బీఆర్ఎస్ నేతలు అత్యుత్సాహం ప్రదర్శించారని ఆరోపించారు. వారే తోసుకోవడంతో పోలీసులు చర్యలు తీసుకున్నారని, అనంతరం ఆసుపత్రిలో చేరారని ఆమె విమర్శించారు. ఈ వ్యాఖ్యలు ఆమె చేసిన ఆరోపణలుగానే ఉన్నాయి.

బీజేపీకి సవాల్

కొత్త కలెక్టరేట్ వద్ద బీజేపీ నాయకులు నిరసన చేపట్టి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని కొండా సురేఖ విమర్శించారు. వరంగల్‌లోని పురాతన ప్రదేశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చిన తర్వాత అభివృద్ధిపై మాట్లాడాలని బీజేపీ నేతలకు సవాల్ విసిరారు.

మైలార్‌దేవ్‌పల్లిలో వరుస బైక్ చోరీలు.. ఇద్దరు బాల నేరస్థుల అదుపు

- **సీసీ కెమెరాల ఆధారంగా కేసు ఛేదన**
- **టీఎన్జీవోస్ కాలనీలో యాక్టివా చోరీ**
- **గణేశ్ మండపంలోని ధ్వని పరికరం కూడా అపహరణ**
- **ఇద్దరి నుంచి ఎనిమిది ద్విచక్ర వాహనాలు స్వాధీనం**
- **మరిన్ని చోరీలపై పోలీసుల విచారణ**

ప్రజా వాయిస్, మైలార్‌దేవ్‌పల్లి:రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లిలో వరుస ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు బాల నేరస్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీసీ కెమెరాల దృశ్యాల ఆధారంగా అనుమానితులను గుర్తించిన పోలీసులు.. వారి కదలికలపై నిఘా పెట్టి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

యాక్టివాతో పాటు ధ్వని పరికరం చోరీ

ఈ నెల 20వ తేదీ తెల్లవారుజామున టీఎన్జీవోస్ కాలనీలో ఇంటి ముందు నిలిపి ఉంచిన యాక్టివా వాహనం చోరీకి గురైంది. అదే సమయంలో సమీపంలోని గణేశ్ మండపంలో ఉన్న ధ్వని పరికరాన్ని కూడా అపహరించినట్లు పోలీసులు గుర్తించారు. బాధితుల ఫిర్యాదులతో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నిమిది ద్విచక్ర వాహనాలు స్వాధీనం

దర్యాప్తులో భాగంగా పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించిన పోలీసులు ఇద్దరు బాలురను గుర్తించారు. విచారణలో మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని పలు ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడినట్లు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. వారి నుంచి మొత్తం ఎనిమిది ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

యజమానులకు వాహనాల అప్పగింత

ఇంటి ముందు, ఇతర ప్రాంతాల్లో నిలిపి ఉంచిన వాహనాలను కూడా నిందితులు అపహరించినట్లు పోలీసులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను గుర్తించి వాటి యజమానులకు అప్పగించే చర్యలు చేపట్టనున్నారు. బాల నేరస్థులు మరిన్ని చోరీలకు పాల్పడ్డారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

285 గ్రాముల గంజాయి ప్యాకెట్ల స్వాధీనం

- **3 గ్రాముల చొప్పున గంజాయిని ప్యాక్ చేసి, ఒక్కో ప్యాకెట్‌ను రూ.300కు విక్రయం**

,ప్రజావాయిస్ , ఘట్కేసర్: మల్కాజ్‌గిరి ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం అధికారులు గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల వద్ద నుంచి 95 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.మల్కాజ్‌గిరి ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంలోని ట్రైనీ ఏఈఎస్ ముస్తఫా సిద్దిక్ ఆధ్వర్యంలో సిబ్బంది ఘట్కేసర్‌లోని నారపల్లి సాయి టీచర్స్ కాలనీలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షంషేర్ అలీ ఖాన్, మహమ్మద్ ఇర్ఫాన్ వద్ద గంజాయి ప్యాకెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.అధికారుల వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని పర్బణి ప్రాంతం నుంచి గంజాయిని తీసుకొచ్చినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. స్వాధీనం చేసుకున్న 95 ప్యాకెట్లను తూకం వేయగా మొత్తం 285 గ్రాముల గంజాయి ఉన్నట్లు ఏఈఎస్ ముస్తఫా సిద్దిక్ తెలిపారు.ఒక్కో ప్యాకెట్‌లో సుమారు 3 గ్రాముల చొప్పున గంజాయిని ప్యాక్ చేసి, ఒక్కో ప్యాకెట్‌ను రూ.300కు విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారుల విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి ప్యాకెట్లతో పాటు నిందితులను ఘట్కేసర్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించినట్లు అధికారులు తెలిపారు...

మంచిర్యాలలో దారుణం

- రోకలిబండతో భర్త తల పగులగొట్టి దారుణ హత్య!

ప్రజా వాయిస్ / మంచిర్యాల మంచిర్యాల జిల్లా కేంద్రంలో తీవ్ర కలకలం రేపిన దారుణ ఘటన వెలుగు చూసింది. జిల్లా కేంద్రంలోని అశోక్ రోడ్డు ప్రాంతంలో కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య చేతిలో భర్త హత్యకు గురయ్యాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల అశోక్ నగర్/అశోక్ రోడ్డులో నివసిస్తున్న వైద్య మోహన్ (45) స్థానికంగా ఓ యూట్యూబ్ ఛానెల్‌లో రిపోర్టర్‌గా పనిచేస్తున్నారు. కాగా, మంగళ వారం ఉదయం ఆయన ఇంటిలోనే తీవ్ర గాయాలతో విగతజీవుడిగా పడి ఉన్నారు. భార్య జమున తన భర్తను రోకలిబండతో (సిల్ బట్టతో) తలపై బలంగా బాది ఈ హత్యకు పాల్ప డినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.కొంతకా లంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతు న్నాయని, భర్త తనను వేధింపులకు గురిచేస్తు న్నాడనే కోపంతోనే జమున ఈ అఘాయిత్యానికి ఒడిగట్టినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితురాలు జమునను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు.ఈ దారుణ ఘటనకు గురైన దంపతులకు కుమార్తెతో పాటు పిల్లలు ఉన్నారు. తల్లి చేతిలో తండ్రి హత్యకు గురికావడం, పిల్లలు తీవ్ర విషాదంలోకి చిక్కుకోవడం స్థానికంగా కంటతడి పెట్టించింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీ లించారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు. పూర్తి విచారణ అనంతరం హత్యకు అసలు కారణాలు వెల్లడికానున్నాయి.





మురుగు నీటిపై ఎమ్మెల్యే ఆగ్రహం తక్షణ చర్యలకు ఆదేశం

- మునుగోడులో గల్లీ గల్లీ తిరిగిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి
- డ్రైనేజీ సమస్యలపై అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే
- మురుగునీరు నిల్వ ఉంటే వ్యాధులు ప్రబలే ప్రమాదం
- ఎర్త్ లెవల్స్ ఆధారంగా డ్రైనేజీ మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచన
- అవసరమైతే ట్రెంచ్ లు కొట్టి మురుగునీటి ప్రవాహానికి మార్గం కల్పించాలి
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

ప్రజా వాయిస్ : మునుగోడు మునుగోడు పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి మంగళవారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా గల్లీ గల్లీ తిరుగుతూ ప్రజలతో మమేకమయ్యారు. పట్టణంలోని 1, 2, 3 వార్డుల్లో పర్య టించిన ఆయన డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్య పరిస్థితులపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు.పర్యటనలో భాగంగా పలువురు మహిళలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా పలు ప్రాంతాల్లో మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు అడ్డంకులు ఉండటం, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వంటి సమస్యలను ఆయన స్వయంగా పరిశీలించారు.

మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలి

మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది డెంగ్యూ వంటి విషజ్వ రాలు ప్రబలే అవకాశం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవ సరమైతే ట్రెంచ్‌లు ఏర్పాటు చేసి మురుగునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకో వాలని సూచించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే ప్రజలకు ఆరో గ్యకరమైన వాతావరణం అందించగలమని అన్నారు. ప్రస్తుతం ఉన్న అడ్డంకు లను తొలగించి డ్రైనేజీ ప్రవాహాన్ని పునరుద్ధరించాలని ఆదేశించారు.

డ్రైనేజీకి మాస్టర్ ప్లాన్ అవసరం

మునుగోడు పట్టణంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భౌగోళిక స్థాయిలు (ఎర్త్ లెవల్స్) అంచనా వేసి సమగ్ర డ్రైనేజీ మాస్టర్ ప్లాన్



రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. పట్టణంలోని మొత్తం డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు.దీంతో పాటు చెత్త సేకరణ, డంపింగ్ యార్డ్, చిట్యాల రోడ్డులోని మహాప్రస్థానం వద్ద మౌలిక సదు పాయాలు వంటి అంశాలను స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువ చ్చారు.

బుల్లెట్ పై పట్టణమంతా పర్యటన

అనంతరం ఎమ్మెల్యే రాజ్‌గోపాల్‌రెడ్డి బుల్లెట్‌పై పట్టణంలో పర్యటిస్తూ వివిధ ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

పంట పొలాల మధ్యలో విద్యుత్తు నియంత్రికలు

- పంట ఎండిపోతున్న అధికారుల జాడ లేని వైనం
- ఆత్మహత్యలే శరణ్యం అంటున్న రైతన్నలు

ప్రజా వాయిస్,పాపన్నపేట పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాలలో వ్యవసాయ బోరు మోటర్లకు కలిపి ఒక విద్యుత్ నియంత్రికను ఏర్పాటు చేశారు. ఆ విద్యుత్ నియాంత్రికతో బోరు మోటర్ సహాయంతో పంట పొలాలు పండించుకుంటున్నారు. అయితే పొలం మధ్యలో విద్యుత్ నియంత్రిక ఉండడంతో, ఫీజు వైరు, మరియు విద్యుత్ నియంత్రిక కాలిపోయిన దానిని తీసుకురావడానికి ఆస్కారం లేకుండా పోయిందని రైతన్నలు వాపోతున్నారు. ఆరుగాలం శ్రమించి విద్యుత్ నియంత్రిక పాడవ డంతో పంట పొలాలు ఎండిపోతున్నప్పటికీ సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవరిస్తున్నట్లు రైతన్నలు తెలిపారు. దాదాపుగా అబ్లాపూర్ లో గత 15 రోజుల నుండి విద్యుత్ నియాత్రిక కాలిపోవడంతో చేసేదేమీ లేక రైతన్న కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాడైపోయిన విద్యుత్ నియంత్రిక ప్లేసులో కొత్తది బిగించి రైతన్నలను ఆదుకోవాలని రైతన్నలు కోరుకుంటున్నారు. ఈ విషయంపై స్థానిక ఏఈని వివరణ కోరగా సమస్యను ఎట్టి పరిస్థితుల్లో పరిష్కరిస్తానని రైతులకు న్యాయం చేకూరుస్తానని ఆయన తెలిపారు



టౌన్ ప్లానింగ్ లో అధికారుల కొరత.. అక్రమ కట్టడాల జోరు.!

- కోదాడ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ సిబ్బందిపై అదనపు బాధ్యతలు
- జూనియర్ అసిస్టెంట్ కు వార్డు ఆఫీసర్ డ్యూటీ.. కొలతల సిబ్బందికీ అదే పని
- బిల్డింగ్ ఇన్ స్పెక్టర్ పై పెరిగిన పని భారం.. పర్యవేక్షణ కష్టతరం
- టౌన్ ప్లానింగ్ అధికారి లేకపోవడంతో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు.?
- ఇటీవల కోదాడ ఇన్ చార్జి టీపీవోపై ఏసీబీ సోదాల నేపథ్యంలో మరింత చర్చ

ప్రజా వాయిస్,కోదాడ: కోదాడ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బందిపై అదనపు బాధ్యతలు మోపడంతో పట్టణంలో నిర్మాణాల పర్యవేక్షణ గాడి తప్పుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. పెద్ద మున్సిపాలిటీగా విస్తరిస్తున్న కోదాడలో అక్రమ నిర్మా ణాలపై నిఘా పెట్టాల్సిన సిబ్బందినే ఇతర విధులకు కేటాయించడంతో సమస్య మరింత తీవ్రమవుతోందని స్థానికులు అంటున్నారు.ప్రస్తుతం టౌన్ ప్లానింగ్ విభాగంలో నలుగురు సిబ్బంది పనిచేస్తున్నట్లు సమాచారం. వీరిలో జూనియర్ అసిస్టెంట్‌కు వార్డు ఆఫీసర్ బాధ్యతలు అప్పగించడంతో పాటు కొలతలు నిర్వహించే సిబ్బందికీ వార్డు డ్యూటీలు కేటాయించినట్లు తెలుస్తోంది. దీంతో టౌన్ ప్లానింగ్‌కు సంబంధించిన సిస్టమ్ వర్క్‌తో పాటు క్షేత్రస్థాయిలో నిర్మాణాలను పరిశీలించే బాధ్యతలు ప్రధానంగా బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌పై పడుతున్నాయని సమాచారం.



పర్యవేక్షణ ఎవరిది.?

టౌన్ ప్లానింగ్ అధికారి అందుబాటులో లేకపోవడం, ఉన్న సిబ్బందికి ఇతర విధులు అప్పగించడం వల్ల భవన నిర్మాణాలకు అనుమతులు, నిర్మాణ నిబంధనల అమలు, క్షేత్రస్థాయి తనిఖీలు వంటి అంశాలపై పర్యవేక్షణ తగ్గుతోందనే ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరు గుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఏసీబీ సోదాల తర్వాత మరింత చర్చ

ఇటీవల సూర్యాపేట టౌన్ ప్లానింగ్ అధికారిని కోదాడ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం తర్వాత టౌన్ ప్లానింగ్ వ్యవహారాలపై మరింత చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో పట్టణంలో అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయనే ఆరోపణలు రావడంతో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరు తున్నారు.టౌన్ ప్లానింగ్ విభాగానికి సరిపడా సిబ్బందిని కేటాయించి, ఇతర శాఖల విధుల నుంచి మినహాయించి నిర్మాణాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని పట్టణవా సులు కోరుతున్నారు.

కోటపల్లి పర్యాటక రంగానికి మహర్దశ

- మండల అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తా
- ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



ప్రజావాయిస్/కోటపల్లి: కోటపల్లి మండలాన్ని పర్యాటక రంగంలో మరింత అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని చేవెళ్ల ఎంపీ, బీజేపీ పార్లమెంటరీ పార్టీ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. మండలంలోని లింగంపల్లి, బుగ్గాపురం, కోటపల్లి కేంద్రాల్లో సుమారు రూ.50 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారం భించారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాజీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా కోటపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారు లకు బొమ్మలు, ఆటవస్తువులు అందజేశారు. అంగన్‌వాడీ ఆయాలను సన్మానించారు. అనంతరం గతంలో ఎంపీగా ఉన్న సమయంలో సుమారు రూ.21 లక్షలతో నిర్మించిన యువజన క్లబ్ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోటపల్లి మండలంలో పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. 2013లో కోటపల్లికి వచ్చినప్పుడు మత్స్యకార కుటుంబాలకు చేపల ద్వారా సుమారు రూ.1,200 మాత్రమే ఆదాయం వచ్చేదని, చేపల పెంపకానికి ప్రాజెక్టు ఏర్పాటు చేసిన అనంతరం ప్రస్తుతం ఒక్కో కుటుంబానికి సుమారు రూ.18 వేల వరకు ఆదాయం వస్తోందని తెలిపారు. మత్స్యకారుల ఆదాయం మరింత పెరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.స్థా నిక మత్స్యకారులు ఐకమత్యంతో ఉండి గ్రామాభివృద్ధికి సహకరిం చాలని పిలుపునిచ్చారు. ఇటీవల సర్పంచ్ రావుల బస్సమ్మ భర్త సంగమయ్యపై జరిగిన దాడిని ఖండిస్తూ బీజేపీ తరఫున బాధిత కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందించారు.కోటపల్లి మండల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉందని, అవసరమైతే మండల కేంద్రంలో సొంత ఇల్లు నిర్మించుకునే అంశాన్ని కూడా ఆలోచిస్తు న్నట్లు ఎంపీ తెలిపారు. సబ్ పోస్టాఫీస్ ఏర్పాటు సహా స్థానికుల విజ్ఞ ప్తులపై దృష్టి సారించి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.కార్య క్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉప్పరి రమేష్ కుమార్, అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు, శేరి శ్రీధర్ రెడ్డి, నరోత్తమ్ రెడ్డి, పతంగి పాండు, బుగ్గాపురం సర్పంచ్ మహేందర్ దొర, కోటపల్లి సర్పంచ్ రావుల బస్సమ్మ, మండల బీజేపీ అధ్యక్షుడు శివకుమార్, గ్రామ పెద్దలు, మత్స్యకార కుటుంబాల సభ్యులు, స్థానిక నాయకులు, అధి కారులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై తీవ్ర వ్యాఖ్యలు

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తీరుపై తీవ్ర నిరసన
- కుల్కచర్లలో జర్నలిస్టుల మౌన ప్రదర్శన
- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం
- వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని టీయూడబ్ల్యూజే డిమాండ్



ప్రజా వాయిస్/వికారాబాద్ బ్యూరో: పరిగి నియోజకవర్గంలో ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి వ్యవహారశైలిపై జర్నలిస్టు సంఘాలు నిరసన గళం వినిపించాయి. బహుజన జర్నలిస్టులు, జర్నలిస్టు యూని యన్లను ఉద్దేశించి ఎమ్మెల్యే చేసినట్లు యూనియన్ నాయకులు పేర్కొంటున్న వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. ఈ నేపథ్యంలో టీయూడబ్ల్యూజే (హెచ్-143) ఆధ్వర్యంలో కుల్కచర్లలో జర్నలిస్టులు మౌన ప్రదర్శన నిర్వహించారు.ప్లకార్డులు చేతబట్టి మౌనంగా ప్రదర్శన నిర్వహించిన జర్నలిస్టులు అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరు కున్నారు. అక్కడ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహా నికి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు పేర్కొన్నారు.

క్షమాపణ చెప్పాల్సిందేనా?

ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే చేసినట్లు తాము పేర్కొంటున్న వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవా లని డిమాండ్ చేశారు. జర్నలిస్టు సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. ప్రజాప్రతినిధులు, మీడియా మధ్య ప్రజాస్వామ్య విలువలకు అనుగుణమైన సంబంధాలు ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు.

మాటల వివాదం.. ఉద్యమానికి దారి

ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో వివాదం మరింత ముదిరితే ఉద్యమాన్ని విస్తృతం చేస్తామని హెచ్చరించారు.


ఎమ్మెల్యే స్పందనపై ఉత్కంఠ

కుల్కచర్లలో జరిగిన మౌన ప్రదర్శనతో ఎమ్మెల్యే వ్యాఖ్యల అంశం మరోసారి చర్చనీయాంశమైంది. యూనియన్ డిమాండ్లపై ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎలా స్పందిస్తారన్నది ఇప్పుడు ప్రధానంగా మారింది. ఆయన నుంచి స్పష్టమైన వివరణ లేదా స్పందన వస్తుందా? అన్నదానిపై జర్నలిస్టు వర్గాల్లో ఆసక్తి నెలకొంది.జర్నలిస్టుల నిరసనతో మొదలైన ఈ వివాదం రాబోయే రోజుల్లో ఎలాంటి మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై కొరడా

,అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు: ఏసీపీ శ్రీధర్ ,

ప్రజావాయిస్, ఘట్కేసర్ సర్కిల్ : ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికా రులు, పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టారు. డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు ACP శ్రీధర్, TPBO సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాంపల్లి గ్రామ పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్న షెడ్డును కూల్చివేశారు. అలాగే యమ్నంపేట్ గ్రామంలో అనుమ తికి మించి నిర్మించిన అదనపు అంతస్తులకు గతంలో సీజ్ చేసినప్పటికీ, సీజ్‌ను తొలగించి నిర్మాణ పనులు కొనసాగిస్తున్నట్లు గుర్తించారు. దీంతో అక్కడ కొనసా గుతున్న నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. ఈ చర్యల్లో టౌన్ ప్లానింగ్ సిబ్బందితో పాటు పోచారం ఐటీ కారిడార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ACP శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిబంధనలకు అనుగుణంగానే నిర్మాణాలు చేపట్టాలని, నిర్మాణాలకు తప్పనిసరిగా సంబంధిత అనుమతులు పొందాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసు కుంటామని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నవారిని హెచ్చరించారు.



ఆర్టీసీ కార్మికుల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

.- ఆర్టీసీ ఎన్నికల నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి



ప్రజా వాయిస్, దుబ్బాక: తెలంగాణ ఆర్టీసీ ఎన్నికల నూతన కార్యాలయాన్ని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఇటీవల నిర్వ హించిన సన్నాహక సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన మచ్చ శ్రీనివాస్ గారిని ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ఆర్టీసీ కార్మికుల ఉద్యమాల పునాదులపై అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం 32 మంది ఆర్టీసీ కార్మికుల ప్రాణాలను బలిగొన్నదని ఆరోపించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం కార్మికుల హక్కులను పరిరక్షించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ ఇవ్వలే దని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు పీఆర్సీలు ఇచ్చిందని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల గుర్తింపు ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరి చిన తెలంగాణ వర్కర్స్ యూనియన్ను సంబంధించిన బాణం గుర్తుపై దుబ్బాక ఆర్టీసీ కార్మికులు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మిక సంఘం నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, జిల్లా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జానపద కోకిల విమలక్కకు జ్ఞాపికగా పెన్సిల్ చిత్రం

- అభిమానానికి పెన్సిల్ రూపం
- విమలక్క ప్రజా పాట వేడుకల్లో అరుదైన దృశ్యం
- ప్రజా గాయని విమలక్క చేతుల మీదగా ప్రశంసలు అందుకున్న ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాస్



ప్రజా వాయిస్/సంస్థాన్ నారాయణపురం ప్రజా గాయని తెలంగాణ ఉద్యమ కళాకారిణి విమలక్క 50 వసంతాల ప్రజాపాట ఉత్సవం హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాస్ హాజరయ్యారు.విమలక్కపై తనకున్న ప్రత్యేక అభిమానాన్ని చాటుకుంటూ శ్రీనివాస్ ఆమె రూపాన్ని పెన్సిల్‌తో అత్యంత నైపుణ్యంతో, సహజత్వం ఉట్టి పడేలా చిత్రించారు. ఈ అద్భుత పెన్సిల్ చిత్రాన్ని వేదికపై విమలక్కకు స్వయంగా అందజేశారు. అనంతరం విమలక్క మాట్లాడుతూ తమ్ముడు శ్రీనివాస్ ఎంతో అభిమానంతో గీసిన నా చిత్రం చాలా అద్భుతంగా ఉంది అని కొనియాడారు. అనంతరం సభలో పాల్గొన్న వారందరికీ ఆ చిత్రాన్ని చూపిస్తూ శ్రీనివాస్ ప్రతిభను, కళానైపుణ్యాన్ని వేదికగా ప్రశంసించారు. తనపై చూపిన ఈ ప్రేమాభిమానానికి గాను శ్రీనివాస్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.తన అభిమాన కళాకారిణి 50 ఏళ్ల కళా ప్రస్థాన వేడుకలో స్వయంగా గీసిన చిత్రాన్ని అందజేసే అవకాశం రావడం ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందని ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాస్ తెలిపారు. సభలో విమలక్క తన చిత్రాన్ని అందరికీ చూపించి అభినందించడం తనకు జీవితాంతం గుర్తుండిపోయే గొప్ప అనుభూతి అని ఆయన పేర్కొన్నారు.

పార్టీలు మారే నేతలపై కాంగ్రెస్ సెటైర్లు

- దామరచర్లలో వేడెక్కిన రాజకీయం
- బీఆర్ ఎస్ ఆరోపణలకు కాంగ్రెస్ ఘాటు కౌంటర్
- ఎమ్మెల్యే బీఎల్ ఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ అంటూ హెచ్చరిక
- థర్మల్ పవర్ ప్లాంట్ ఉద్యోగాలపై ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం



ప్రజా వాయిస్, దామరచర్ల:దామరచర్ల మండలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య రాజకీయ మాటల యుద్ధం మరింత వేడెక్కింది. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), మండల కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో దామరచర్ల మండల కేంద్రంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నేతలపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. అధికారంలో ఉన్న పార్టీని బట్టి రాజకీయంగా పార్టీలు మారే నాయకులు తమపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.

గత బీఆర్ ఎస్ పాలనలో అక్రమాలు, అవినీతి జరిగాయని ఆరోపణలు

గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దామరచర్ల మండలంలో విచ్చల విడిగా అక్రమాలు, అవినీతి జరిగాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకుల బినామీలు, అవినీతికి సంబంధించిన అంశాలను ఆధారాలతో బయటపెట్టడంతోనే తమపై విమర్శలు చేస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

థర్మల్ పవర్ ప్లాంట్ ఉద్యోగాలపై కౌంటర్

యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో ఉద్యోగాల అంశంపై కూడా కాంగ్రెస్ నాయకులు స్పందించారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చొరవతో స్థానిక గిరిజనులు, నిర్వాసితులు, రైతులకు 440 ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. పవర్ ప్లాంట్‌కు సంబంధించిన కాంట్రాక్టర్ల వ్యవస్థ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కొనసాగిందని పేర్కొన్నారు.పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు 2016లో పరిహారం చెక్కులు అందించిన విషయం వాస్తవమేనని కాంగ్రెస్ నేతలు తెలిపారు. అయితే రైతులు, నిర్వాసితులకు అన్యాయం జరిగిందని, కొంతమంది బీఆర్ఎస్ నాయకులు వారి భూములను తమకు అనుకూలంగా ఉపయోగించుకున్నారని ఆరోపించారు.

అభివృద్ధిపై మాట్లాడే హక్కు లేదంటూ విమర్శలు

దామరచర్ల అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. తొమ్మిదేళ్ల పాలనలో స్థానికంగా ఎన్ని ఉద్యోగాలు కల్పించారో చెప్పాలని ప్రశ్నించారు.పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్‌పై మాట్లాడే ముందు గతంలో జరిగిన పరిణామాలను గుర్తు చేసుకోవాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు సర్పంచ్, కౌన్సిలర్, చైర్మన్, వైస్ చైర్మన్ వంటి పదవులు దక్కేలా బీఎల్ఆర్ కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్

బీఆర్ఎస్ నాయకులు ఇకనైనా తమపై, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. లేనిపక్షంలో ప్రతి ఆరోపణకు తగిన రీతిలో కౌంటర్ ఇస్తామని స్పష్టం చేశారు.దీంతో దామరచర్ల మండలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రాజకీయ విమర్శలు మరింత ముదిరాయి.ఈ ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్, సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటి నెంబర్ల కోసం ఎదురుచూపులు..!

- సారపాకలో నూతన ఇంటి నెంబర్ల కోసం ప్రజల నిరీక్షణ
- పాలకవర్గం ఏర్పడి ఐదు నెలలు గడిచినా ప్రక్రియలో కదలిక లేదంటున్న స్థానికులు
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎప్పుడు నెరవేరుతాయంటున్న గ్రామ ప్రజలు
- ఇంటి నెంబర్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురుకుంటున్న స్థానికులు



ప్రజా వాయిస్ బూర్గంపాడు సారపాక గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్నో యేండ్లు గా ఇంటి నెంబర్ల సమస్య అలానే ఉంది. ఇంటి నెంబర్లు కేటాయించే ప్రక్రియ ఆలస్యం అవుతుండటంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్తగా ఇళ్లు నిర్మించుకున్న వారికీ గతంలో ఎన్నో యేండ్లు తరబడి స్థానికంగ ఉంటూ ఇక్కడే నివసించే వారికీ నూతన ఇంటి నెంబర్లు ఎప్పుడు కేటాయిస్తారోనని ఎదురుచూస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

ఐదు నెలలు గడిచిన కథలని ప్రక్రియ...

గ్రామ పంచాయతీకి నూతన పాలకవర్గం, సర్పంచ్ వ్యవస్థ ఏర్పడి సుమారు ఐదు నెలలు గడుస్తున్నప్పటికీ, నూతన ఇంటి నెంబర్ల ప్రక్రియపై స్పష్టమైన పురోగతి కనిపించడం లేదని పలువురు గ్రామస్తులు అంటున్నారు. ఎన్నికల సమయంలో గెలిచిన రెండు నెలలుకే నూతన ఇంటి నెంబర్లు ఇప్పిస్తామని హామీలు చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఆ హామీలు అమలుకు నోచుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

హామీలకే పరిమితమా..?

నూతన ఇంటి నెంబర్లు కేటాయించకపోవడంతో పంచాయతీకి సంబంధించిన పలు పనులతో పాటు ఇంటి వివరాలను అధికారికంగా నమోదు చేసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇంతవరకు వాటి ఊసే లేదంటూ కేవలం హామీలకే వాగ్దానాలు పరిమితం అయ్యాయంటూ స్థానికులు వాపోతున్నారు.ఇంటి నెంబర్ అనేది కేవలం గుర్తింపు కోసం మాత్రమే కాకుండా పలు ప్రభుత్వ, బ్యాంకింగ్, విద్యుత్, నీటి సరఫరా తదితర అధికారిక వ్యవహారాల్లో అవసరమవుతుందని పేర్కొంటున్నారు.

దరఖాస్తులు.. ఎదురుచూపులేనా?

నూతన ఇంటి నెంబర్ల కోసం సంబంధిత కార్యాలయాన్ని ఆశ్రయిస్తున్నప్పటికీ ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుందనే దానిపై స్పష్టత లేకపోవడంతో ప్రజలు అయోమయానికి గురవుతున్నారు స్థానికులు. దరఖాస్తులు స్వీకరించడం, పరిశీలన చేయడం, ఇంటి వివరాలను నమోదు చేయడం వంటి ప్రక్రియలను వేగవంతం చేసి అర్హులైన ప్రతి ఇంటికి నెంబర్లు కేటాయించాలని వారు కోరుతున్నారు.

పాలకవర్గం దృష్టి సారించాలి...

నూతన ఇంటి నెంబర్ల సమస్యపై సారపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలకవర్గం,పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికే నెలల తరబడి ఎదురుచూస్తున్న ప్రజలకు మరింత ఆలస్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేసి ఇంటి నెంబర్లు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నారు.నూతన ఇంటి నెంబర్ల ప్రక్రియలో జాప్యానికి అసలు కారణం ఏమిటి..? ఎప్పటిలోగా ప్రక్రియ పూర్తవుతుంది..? అర్హులైన ఇళ్లకు నెంబర్లు ఎప్పుడు కేటాయిస్తారు..? అనే ప్రశ్నలకు గ్రామ పంచాయతీ అధికారులు, పాలకవర్గం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

రూ. 8 కోట్ల 14 లక్షల నిధులతో చేసిన అభివృద్ధి ఏమిటి

- సింగూర్ ప్రాజెక్టుపై ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు.. ముండ్లపొదలు
- పార్కులో సైతం అసాంఘిక కార్యకలాపాలు
- తాజాగా పర్యాటక కేంద్రంగా చేస్తామంటూ చిరు వ్యాపారులను బయటకు పంపిస్తున్న అధికారులు
- నామా మాత్రం పనులు చేసి నిధులు డ్రా చేశారని ఆరోపణలు

ప్రజా వాయిస్,సంగారెడ్డి : సింగూర్ ప్రాజెక్ట్ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడంతో పాటు ప్రాజెక్టును చూసేందుకు వచ్చేవారికి ఎలాంటి అసౌకర్యం కలవకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ 30న 8 కోట్ల 14 లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఈ నిధులతో చెరువు కట్టపై ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు ముండ్ల పొదలను కూడా తొలగించాలని ఆదేశించారు. స్థానిక అధికారులు మాత్రం యంత్రాల సహాయంతో ఎపుగా పెరిగిన ముండ్ల పొదలను మాత్రమే తొలగించి బిల్లులు డ్రా చేశారనే విమర్శలు ఉన్నాయి. కానీ కట్ట పొడవునా ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు.... దర్శనమిస్తున్నాయి. కోర్టు ఖర్చు చేసి పిచ్చి మొక్కలను తొలగించి గ్రీనరీ పెంచాలని ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే ప్రాజెక్ట్ అధికారులు మాత్రం నామ మాత్రం మరమ్మతులు చేసి చేతులు దులుపుకున్నారు. దీంతోపాటు ప్రాజెక్ట్ దిగువన ఉన్న పర్యాటక శాఖ పరిధిలో నిర్వహించే పార్కు స్థలం లో నేటికీ అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతానికి టెండర్లు వేయకుండానే ప్రైవేట్ వ్యక్తులతో పార్కు నిర్వహణను కొనసాగిస్తున్నారు. పార్కులోకి వెళ్లే సందర్శకులకు ఐదు రూపాయలు ఒకరికి తీసుకుంటున్న పార్కులో మాత్రం వారికి సరైన సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు. అత్యవసర సమయంలో బైర్యామికి వెళ్లాలంటే సింగూర్ నది పర్యాయక ప్రాంతానికి వెళ్లక తప్పదు లేదు. ఇక మహిళల పరిస్థితి అయితే చెప్పలేని విధంగా ఉంటుంది. పార్క్ లో పీకల్లోతూ మద్యం తాగి ఎక్కడ చూసినా వారే కనిపించడంతో వారి అత్యవసరాలు తీర్చుకునేందుకు ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితి. కనీసం పార్కు నిర్వహణను కొనసాగిస్తున్న అన్న నిర్వాహకులు మహిళల కోసం ప్రత్యేకంగా కనీసం మూత్రశాలలను కూడా ఏర్పాటు చేయాలని పరిస్థితి ఉంది. అటు అధికారులు ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తే నవమాత్ర పనులు చేసి చేతులు దులుపుకుంటారు.. ఇటు ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు తీసుకోవడం తప్ప కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతున్నారని చెప్పవచ్చు.



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి


- పాడి గేదెల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ కుటుంబాల ఆదాయం పెంచడమే లక్ష్యంగా ముందడుగు
- పాడి గేదెల పెంపకంతో ప్రతి నెలా నమ్మకమైన ఆదాయం
- శ్వేత విప్లవంతో గ్రామీణ కుటుంబాల ఆర్థిక బలోపేతం
- ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన పాడి గేదెలను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ప్రజా వాయిస్ హన్మకొండ /ఆత్మకూర్ ఆత్మకూరు మండలం అక్కంపేట,కామారం, పెంచికల పేట, నీరుకుల్ల గ్రామాలలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన పాడి గేదెలను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.పాడి పరిశ్రమను ప్రోత్సహించడం ద్వారా కుటుంబాలకు స్థిరమైన ఆదాయం లభించి, వారు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రతి కుటుంబం ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.శ్వేత విప్లవం తీసుకురావడంలో భాగంగా దామెరలో మహిళలతో పరకాల ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాబోయే రెండు సంవత్సరాలలో 40 వేల కుటుంబాలను డైరీలో చేర్చుతామని అన్నారు.పాడి గేదెలను సక్రమంగా సంరక్షిస్తూ, పాడి ఉత్పత్తిని పెంచుకొని అదనపు ఆదాయం పొందాలని లబ్ధిదారులకు సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలను వినియోగించుకొని కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

కళాశాలలో విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ప్రభుత్వ జూనియర్ ఒకేషనల్ కళాశాలలో విద్యార్థులకు టాయి లెట్స్, మరుగుదొడ్లు ను వెంటనే ఏర్పాటు చేయాలి,
- మంద శ్రీకాంత్ SFI హనుమకొండ జిల్లా కార్యదర్శి


ప్రజా వాయిస్ హన్మకొండజిల్లా ప్రతినిధి హనుమకొండ నగరంలోని ప్రభుత్వ జూనియర్ ఒకేషనల్ కళాశాలలో విద్యార్థులకు టాయ్ లెట్స్ రూమ్స్ మరియు మరుగుదొడ్లు వెంటనే నిర్మించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు మంగళవారం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళాశాల ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.టాయిలెట్ రూమ్స్ మరుగుదొడ్లు వాడకంలో లేకపోవడం వలన అలాగే లోపల పలిగి పోవడం వలన చెత్త చదరం పేరకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు గతంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారులకు అలాగే కాలేజీ ప్రిన్సిపల్ కి చెప్పిన పట్టించుకోలేదన్నారు కళాశాల ముందు మొత్తం గడ్డి ఉందన్నారు నిరంతరం విష పురుగులు తిరుగుతున్నాయని విద్యార్థులు చెప్పారన్నారు కొన్ని తరగతి గదులలో ఫ్యాన్స్ లైట్స్ సరిగా పనిచేయడం లేదని. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వెంటనే నూతన టాయిలెట్స్ రూమ్స్ ను అలాగే మరుగుదొడ్ల ను ఏర్పాటు చేయాలన్నారు విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు లేదంటే ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బీరెడ్డి జశ్వంత్, జిల్లా కమిటీ సభ్యులు చెన్నూరీ సాయి కుమార్ ,భాను ప్రసాద్, రాజ్ కుమార్ సందీప్ ,ప్రశాంత్ ,వినోద్ సాయి ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఒకే లైసెన్స్‌తో 3 గ్రామాల్లో కల్లు దందా

- దామర్లపల్లి గ్రామపంచాయతీ పేరుతో పొందిన లైసెన్స్ తోపె దవేడు,నాందార్ఖాన్ పేట్, లింగారెడ్డిగూడ గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా దుకాణాల నిర్వహణ
- సెప్టెంబర్ 21న ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదనిపీఏసీఎస్ డైరెక్టర్ దేవేందర్ రెడ్డి ఆగ్రహం
- ఎక్సైజ్ శాఖ క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అక్రమ దుకాణాలను వెంటనే మూసివేయాలని డిమాండ్





(ప్రజా వాయిస్ షాబాద్)షాబాద్ మండలంలో ఒక గ్రామపంచాయతీ పేరుతో జారీ చేసిన కల్లు దుకాణం లైసెన్స్‌ను ఆసరాగా చేసుకుని, పక్కనే ఉన్న పలు గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా కల్లు దుకాణాలు నడుపుతున్న వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది మండలంలోని దామర్లపల్లి గ్రామపంచాయతీకి మంజూరైన లైసెన్స్‌తో పెదవేడు, నాందార్ఖాన్‌పేట్, లింగారెడ్డిగూడ గ్రామాల్లో అక్రమంగా కల్లు దుకాణాలు కాంపౌండ్లు నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా నిమ్మకు నీరెత్తిన అధికారులు ఈ అక్రమ విక్రయాలపై పెదవేడు గ్రామస్తులతో పాటు పీఏసీఎస్ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి గత సెప్టెంబర్ 21న ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు సమర్పించారు అయితే ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా క్షేత్రస్థాయికి వచ్చి పరిశీలించాల్సిన ఎక్సైజ్ అధికారులు తీవ్ర నిలకడతనంతో వ్యవహరిస్తున్నారని అక్రమార్కులకు కొమ్ము కాస్తూ ఏమాత్రం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు ఎక్సైజ్ శాఖ జవాబుదారీతనం ఏదిఒకే లైసెన్స్ ఆధారంగా వేర్వేరు గ్రామాల్లో దుకాణాలు నిర్వహించడం ఎక్సైజ్ చట్టానికి సంపూర్ణ విరుద్ధమని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు లైసెన్స్ ఏ గ్రామానికి ఏ సర్వే నంబర్‌కు మంజూరైంది అదే లైసెన్స్‌తో పక్క గ్రామాల్లో దుకాణాలు నడపడానికి అసలు నిబంధనలు అంగీకరిస్తాయా అని ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టి అక్రమ దుకాణాలను మూసివేయించాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.



శంకుస్థాపనకే పరిమితమైన వల్మిడి–తీగారం రోడ్డు


- వల్మిడి-తీగారం రోడ్డుకు మోక్షమెప్పుడో
- రోడ్డు వేస్తారా..? శంకుస్థాపనతోనే సరిపెడతారా..?

ప్రజా వాయిస్/పాలకుర్తి నియోజకవర్గం/సెప్టెంబర్ 29జనగామ జిల్లా పాలకుర్తి:వల్మిడి–తీగారం రహదారి నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయో.. ఎప్పుడు పూర్తవుతాయోనని రైతులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి పనులకు శంకుస్థాపన చేసి చాలాకాలం గడుస్తున్నా, పనులు మాత్రం ముందుకు సాగకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలం కావడంతో రహదారి పరిస్థితి మరింత అధ్వానంగా మారి రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలకు రహదారిపై బురద, గుంతలు ఏర్పడటంతో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, పంటలను తరలించే వాహనదారులకు అవస్థలు తప్పడం లేదు. వాగులు, చెరువులు పొంగిపొర్లే సమయంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడే పరిస్థితి ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.శంకుస్థాపనకే పరిమితం చేయకుండా రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేయాలని రైతులు, గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



రోస్టర్ సవరణ సాధన మహాసభను విజయవంతం చేయండి

ప్రజా వాయిస్, కోరుట్ల:వర్తమాన రోస్టర్ విధానంతో ఉద్యోగ, రిజర్వేషన్లలో మాలలకు అన్యాయం జరుగుతోందని, ప్రభుత్వం వెంటనే సవరణ చేయాలని మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం కోరుట్లలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాసభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోస్టర్ సవరణకై ఈ నెల 4న ఉదయం 10 గంటలకు ఓయూలో నిర్వహించే భారీ బహిరంగ సభకు అందరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోస్టర్ సవరణ సాధన రాష్ట్ర నాయకుడు బలిజ రాజారెడ్డి, మాల స్టూడెంట్ జేఏసీ వైస్ చైర్మన్లు భక్తుల రమేష్, పండుగ భాను, కన్వీనర్ బత్తుల దిలీప్, ఓయూ చైర్మన్ దాసరి రవి, నాయకులు ఉయ్యాల శోభన్, బద్ది మురళి, సామల వేణుగోపాల్, బలిజ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలో కానరాని అభివృద్ధి

- పలు ప్రభుత్వ భవనాలు అసంతృప్తిగా ఉన్న వైనం
- అభివృద్ధిలోకి తీసుకురావాలంటున్న ప్రజలు

ప్రజా వాయిస్, పాపన్నపేట. పాపన్నపేట మండల పరిధిలోని పాపన్నపేటలో పాలకులు మారుతున్న అభివృద్ధిలో మాత్రం వెనుకంజలో ఉందని విమర్శలు కురిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే పాపన్నపేట మండలాన్ని అనుసరించి పలు గ్రామాల ప్రజల కోసం టీటీడీ కల్యాణ మండపం, స్థానిక బస్టాండ్, మండలంలోని పలు భవనాలు అసంతృప్తిగా ఉన్నాయని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. అప్పటి ప్రభుత్వం దాదాపు కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టిన అవి నిరుపయోగంగానే ఉన్నాయి. ఇప్పటికైనా పలు ప్రభుత్వ భవనాలు అభివృద్ధిలోకి తీసుకురావాలని పాపన్నపేట మండల ప్రజలు కోరుతున్నారు

కోట్ల ప్రజాధనం - వారం రోజులకే బొక్కలు..!

- కొత్త మ్యాన్ హోళ్లకు పగుళ్లు నాణ్యతను చూసిందెవరు.?
- అధికారులు సిబ్బంది ఏం చేస్తున్నారు.?
- కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ఫలితం శూన్యం
- కాంట్రాక్టర్ ఇష్టారాజ్యానికి అధికారుల పర్యవేక్షణే అండగా మారిందా.?



పాత మ్యాన్ హోల్స్ తో పనులు పూర్తి



వారం రోజులకే పగిలిన మ్యాన్ హోల్

ప్రజా వాయిస్//రాజేంద్రనగర్: ప్రజల సౌకర్యం కోసం కోట్ల రూపాయల ప్రజాధనంతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభమైన కొద్దిరోజులకే సీసీ రోడ్లు మ్యాన్‌హోళ్ళు దెబ్బతింటుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజేంద్రనగర్ పరిధిలో ఇటీవల చేపట్టిన సీసీ రోడ్లు, మ్యాన్‌హోళ్ల నిర్మాణంలో నాసిరకం పనులపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.వారం రోజులు కూడా గడవకముందే మ్యాన్‌హోళ్ళు పగిలి పోవడం,మళ్ళీ కొత్తవి వేయడం,పనుల నాణ్యతను అధికారులు కనీసం పరిశీలించారా.? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

పని పూర్తయిందా' నాణ్యత పూర్తయిందా?

నిర్మాణ పనుల్లో ఉపయోగించే మెటీరియల్, కాంక్రీట్ మిశ్రమం,క్యూరింగ్, మ్యాన్‌హోళ్ల నిర్మాణ ప్రమాణాలను ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంటుంది. అయితే నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలపై ఎంతవరకు తనిఖీలు జరిగాయన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.పనులు పూర్తయ్యాక పగుళ్లు కనిపించడం కంటే,పని జరుగుతున్నప్పుడే నాణ్యత లోపాలను గుర్తించాల్సిన బాధ్యత అధికారులదే కదా.? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

కాంట్రాక్టర్ ల కొమ్ము కాస్తున్న అధికారులు

ప్రజాధనంతో చేపట్టిన పనులు కొద్దిరోజులకే దెబ్బతింటే దాని బాధ్యత ఎవరిది అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.నాణ్యత లోపాలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు కాంట్రాక్టర్ బాధ్యతను నిర్ధారించడంతో పాటు,పనులను పర్యవేక్షించిన అధికారుల పాత్రపైనా సమీక్ష జరగాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.

నెపం కింది స్థాయి సిబ్బందిపైనేనా?

పనుల్లో లోపాలు బయటపడిన ప్రతిసారీ కింది స్థాయి సిబ్బందిపై నెపం నెట్టడం కాకుండా, అసలు నాణ్యతను ఎవరు తనిఖీ చేశారు.? పనులను ఎవరు ధ్రువీకరించారు.? బిల్లుల చెల్లింపులకు ఎవరు సిఫారసు చేశారు.? అనే అంశాలపై సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.ప్రజాధనం ఖర్చు చేసేది ప్రజల కోసం,లోపాల భారాన్ని కూడా ప్రజలే ఎందుకు మోయాలి.? అని స్థానికులు నిలదీస్తున్నారు.కొత్తగా నిర్మించిన మ్యాన్‌హోళ్లు,రోడ్లు కొద్దిరోజులకే దెబ్బతింటే వాటిపై ప్రయాణించే వాహనదారులు,ప్రజలకు ఇబ్బందులు తప్పవు. పనులు జరుగుతున్న సమయంలో ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన అధికారులు కుర్చీలను వదిలి అభివృద్ధి పనులపై నిత్యం పర్యవేక్షణ జరపాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు.

కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటాం: ఎస్ఈ నరేందర్ గౌడ్



ఈ వ్యవహారంపై ఎస్ఈ నరేందర్ గౌడ్ స్పందిస్తూ, సీసీ రోడ్లు,మ్యాన్‌హోళ్ల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతా ప్రమాణాలను తనిఖీ చేస్తామని తెలిపారు. లోపాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.నాణ్యత లేని పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల విషయంలోనూ నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని పేర్కొన్నారు.అధికారులు చెప్పిన మాటలు కార్యరూపం దాల్చుతాయా.? కాంట్రాక్టర్ పై చర్యలుంటాయా.? నాణ్యత లోపాలకు కారణమైన వారిపై ఎలాంటి చర్యలు ఉంటాయన్నది తేలాల్సి ఉంది.

విద్యార్థులకు బ్యాగులు బూట్లు పంపిణీ

- మానసిక అంగవైకల్యం చెందిన విద్యార్థులకు మండల స్థాయి క్రీడ పోటీలు

ప్రజా వాయిస్.. వీపనగండ్ల తెలంగాణ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ షూస్ సాక్షులను మంగళవారం రోజు స్థానిక సర్పంచ్ మీసాల పార్వతమ్మ విద్యార్థులకు అందజేశారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు 166 కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు 200 బ్యాగులు, బీసీ హాస్టల్ విద్యార్థులకు 12 బ్యాగులు షూస్లలు మాత్రం మండలంలోని అన్ని పాఠశాలకు చదువుతున్న 1617 మందివిద్యార్థులకు అందజేశారు. సాక్షులు ప్రతి విద్యార్థికి రెండు జతల చొప్పున 3548 సాక్షులను విద్యార్థులకు ఇవ్వడం జరిగింది మండల విద్యాశాఖ అధికారి నరసింహ అన్నారు. అనంతరం ఎమ్మార్సీ భవనంలో ప్రత్యేక అవసరాల్లో గల మానసిక అంగవైకల్యానికి చెందిన విద్యార్థులకు మండల స్థాయి విద్యార్థి విద్యార్థినీలకు ఆట పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మీసాల పార్వతమ్మ మాట్లాడుతూ సాధారణ విద్యార్థుల తోపాటు మానసిక గల విద్యార్థులకు కూడా క్రీడా పోటీలు నిర్వహించడం వలన అంగవైకల్యం చెందిన విద్యార్థులకు మానసికంగా ధైర్యం వస్తుందని సమాజంలో మేము తక్కువ కాదని నిరూపించుకోవడానికి ఇలాంటి క్రీడలు ఎంతో దోహదపడుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్లల సంగం జిల్లా అధ్యక్షుడు మదగని బాలు పీర్ యాదవ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివ గౌడు మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, సాయి లత మరియు సిఆర్పిలు వెంకటేష్ ,నాగరాజు, ఐఇఆర్పి రాములు మెసెంజర్ కురుమయ్య పాల్గొన్నారు.



లైట్లు వెలగవు.. పట్టింపు ఉండదు!

- గ్రామ పంచాయతీ ముందే చీకట్లో అంబేద్కర్ విగ్రహం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజా వాయిస్, కోరుట్ల: మండలంలోని కల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద గత కొన్ని నెలలుగా వీధిదీపాలు వెలగకపోవడంతో ఆ ప్రాంతమంతా చీకట్లోనే ఉండిపోతోంది. నిత్యం అధికారులు, ప్రజాప్రతినిధులు రాకపోకలు సాగించే పం చాయతీ కార్యాలయ ఆవరణలోనే ఈ సమస్య నెలకొన్నా, ఎవరూ పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహానీయుడి విగ్రహం వద్ద వెలుగులు నింపాల్సిన కనీస బాధ్యతను అధికారులు విస్మరించడం శోచనీయమని పలువురు ప్రజా సంఘాల నాయకులు, గ్రామస్తులు మండిపడుతున్నారు. వీధిదీపాలు పనిచేయక రాత్రి వేళల్లో ఆ పరిసర ప్రాంతాలు చీకటమయంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా తక్షణమే స్పందించి విగ్రహం వద్ద నూతన వీధిదీపాలను ఏర్పాటు చేసి, సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలో కానరాని అభివృద్ధి

- పలు ప్రభుత్వ భవనాలు అసంతృప్తిగా ఉన్న వైనం
- అభివృద్ధిలోకి తీసుకురావాలంటున్న ప్రజలు

ప్రజా వాయిస్, పాపన్నపేట. పాపన్నపేట మండల పరిధిలోని పాపన్నపేటలో పాలకులు మారుతున్న అభివృద్ధిలో మాత్రం వెనుకంజలో ఉందని విమర్శలు కురిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే పాపన్నపేట మండలాన్ని అనుసరించి పలు గ్రామాల ప్రజల కోసం టీటీడీ కల్యాణ మండపం, స్థానిక బస్టాండ్, మండలంలోని పలు భవనాలు అసంతృప్తిగా ఉన్నాయని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. అప్పటి ప్రభుత్వం దాదాపు కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేపట్టిన అవి నిరుపయోగంగానే ఉన్నాయి. ఇప్పటికైనా పలు ప్రభుత్వ భవనాలు అభివృద్ధిలోకి తీసుకురావాలని పాపన్నపేట మండల ప్రజలు కోరుతున్నారు

అబద్ధాలు ఆపండి - రికార్డులు చూడండి..!

- రైతులను ఇంకెంతకాలం మోసం చేస్తారు కేటీఆర్.?
- లేఖలతో పాటు కేసీఆర్ సమక్షం,అసెంబ్లీ ప్రసంగాలు బయటపెట్టిన ఎమ్మెల్యే
- నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు అంటూ హెచ్చరించిన:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



కేసీఆర్ సాక్షిగా - వీడియో ఆధారాలు బయటకు

ప్రజా వాయిస్// రాజేంద్రనగర్:శంషాబాద్ బహదూర్‌గూడ భూముల వ్యవహారం మరోసారి రాజకీయంగా వేడెక్కింది. బహదూర్‌గూడ,ఘన్స్ మియాగూడ,కొత్వాల్ గూడ,గ్రామాలకు చెందిన రైతుల భూముల అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన అబద్ధపు,అసత్యపు, వ్యాఖ్యలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. అబద్ధాలకు కూడా హద్దులుండాలి కేటీఆర్, రైతులను ఇంకెంతకాలం మోసం చేస్తారు.? అంటూ ధ్వజమెత్తారు.భూ సమస్యలపై తాను మౌనంగా ఉన్నానన్న ఆరోపణలకు సమాధానంగా ప్రకాశ్ గౌడ్ కీలక ఆధారాలను తెరపైకి తీసుకొచ్చారు.2020, 2022,2023లోనే అప్పటి సీఎం కేసీఆర్,సీఎస్, కలెక్టర్‌కు,భూ సమస్యలపై లేఖలు రాసినట్లు పేర్కొన్నారు. బహదూర్‌గూడ జాగీర్ భూములు, ఘన్సీమియాగూడ పైగా భూములు,కొత్వాల్ గూడ ఎనిమీ ప్రాపర్టీ,భూదాన్ భూముల అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ఇక్కడితో ఆగకుండా,మెట్రో రైల్ శంకుస్థాపన సమయంలో మాజీ సీఎం కేసీఆర్ సమక్షంలో భూ సమస్యలపై తాను మాట్లాడిన వీడియో ప్రసంగాలను ప్రకాశ్ గౌడ్ బయటపెట్టారు. అంతేకాకుండా పలు అసెంబ్లీ సమావేశాల్లో రైతులు,భూ సమస్యలపై తాను మాట్లాడిన వీడియో ప్రసంగాలను సైతం మీడియా వేదికగా విడుదల చేశారు.నేను ఎప్పుడు మాట్లాడానో,ఎవరికి చెప్పానో,ఏం చెప్పానో ఈ వీడియోలే సాక్ష్యం. రికార్డులు ఉన్నప్పుడు రాజకీయ ఆరోపణలు ఎందుకు.? అంటూ కేటీఆర్‌ను ప్రశ్నించారు.వైఎస్సార్ హయాం నుంచి నేటి వరకు భూ సమస్యలపై పోరాడుతున్నానని ప్రకాశ్ గౌడ్ తెలిపారు.శంషాబాద్ ప్రాంత రైతుల సమస్యలను అప్పటి సీఎం కేసీఆర్,ఐటి పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లానని చెప్పారు.మాటలకు మాటలతో సమాధానం చెప్పడం కాదు,ఆధారాలతో సమాధానం ఇస్తున్నా. గతంలో నేను మాట్లాడిన వీడియోలు,రాసిన లేఖలు ఉన్నాయి. ముందు వాటిని చూడండి,ఆ తర్వాత ఆరోపణలు చేయండి అంటూ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.కేటీఆర్ రైతుల సమస్యలను రాజకీయంగా ఉపయోగించుకోవడం మానుకోవాలని,వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు.అబద్ధాలకు హద్దులుండాలి,రైతుల విషయంలో రాజకీయాలు చేయొద్దు అంటూ మండిపడ్డారు.రైతులకు పక్కా న్యాయం జరిగేలా చూస్తా.భూములు కోల్పోయే రైతులకు ఎకరానికి 600 గజాల స్థలం ఇప్పించేందుకు కృషి చేస్తా.రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం చూపిస్తా,రైతుల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతానని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ స్పష్టం చేశారు.గత రెండు రోజుల క్రితం కేటీఆర్ వద్దకు వెళ్లింది అసలైన రైతులు కాదని, అన్నారు.కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై,ఎమ్మెల్యే ఆధారాలతో కౌంటర్ ఇవ్వడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

అక్టోబర్ 2న మద్య పాన నిషేధంకై

- కలెక్టర్ కార్యాల యాలముందు భారీప్రదర్శన

ప్రజా వాయిస్ మహబూబాబాద్ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకుమహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ భవనంలో మహాజన మహిళా మండలి (ఎం ఎం ఎం) మాదిగ మహిళా సమాఖ్య (ఎం ఎం ఎస్) ఆధ్వర్యంలో మహాజన మహిళా జిల్లా అధ్యక్షురాలు బొడ సుమిత్ర బాయిమాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మందుల శ్రీవిద్య మాదిగమాదిగ మహిళ మాజీ జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక మాదిగఅధ్యక్షతన జరిగింది,ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాదిగ మహిళా సమాఖ్య జాతీయ అధికార ప్రతినిధి ఇనుగుర్తి మణి, మహాజన మహిళా మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఎండి రజియా లు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ లో మద్యం ఏరులై పారుతున్న ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు, తెలుగు రాష్ట్రాల్లో మహిళలు చిన్న వయసులోనే భర్తలనుకోల్పోతున్నారు,దీనం తటికి కారణం మద్యం మాత్రమే,, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది.మద్యం వలన ఎన్నో నిండు జీవితాలు ఆగమైపోతున్నాయన్నారు, తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు మద్యంపైస్పష్టతఇవ్వాలన్నారు, గ్రామాల్లోబెల్టుషాపులు బంద్ చేయించక పోతే పద్మశ్రీ మందకృష్ణ మాదిగనాయకత్వంలో ఉద్యమాన్ని ప్రతి మహిళకు చేరవేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు, మహిళలను చైతన్యవంతం చేసి అక్టోబర్ 2న చలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు భారీ ప్రదర్శన చేయాలని పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల ముందు భారీ ప్రదర్శన చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో మహాజన మహిళా మండలి జిల్లా సీనియర్ నాయకురాలు రామరాజు పద్మ మున్నూరు కాపు, భూక్యకైకాయి, గుంటుక రేణుక ముదిరాజు, మహాజన మహిళా మండలి మండల అధ్యక్షురాలు మాలోతు శారద, మహాజన మహిళా మండలి ప్రధాన కార్యదర్శి గుగులోతు జ్యోతి బాయి, జిల్లా ఉపాధ్యక్షురాలు నీల బాయి, మాదిగ మహిళా సమాఖ్య మండల ఉపాధ్యక్షురాలు కందిపాటి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు,





కలెక్టర్ సార్ మా మొర ఆలకించండి

- పరిగి ఏరియా ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ సిబ్బంది వినతిపత్రం
- ఏజెన్సీలను అడిగినా పట్టించుకోవడం లేదని ఆవేదన

ప్రజావాయిస్/వికారాబాద్, పరిగి:వికారాబాద్ జిల్లా పరిగి ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమ ఈపీఎఫ్ సమస్యపై కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.గత ఐదు సంవత్సరాలుగా తమ ఈపీఎఫ్ ఖాతాలో అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు డబ్బులు జమ చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వినాయక అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ, గ్లోబల్ ఏజెన్సీ, విజయేంద్ర ఏజెన్సీలను ఎన్నిసార్లు అడిగినా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని లేఖలో పేర్కొన్నారు.ఈ సమస్యపై దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు.



అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తాం

- సర్పంచ్ చౌహాన్ లక్ష్మీరాజు

ప్రజావాయిస్/మోమిన్ పేట్:అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని లచ్చా నాయక్ తండా సర్పంచ్ చౌహాన్ లక్ష్మీరాజు తెలిపారు. మంగళవారం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రేషన్ కార్డులు లేని అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి కూడా కార్డులు అందేలా కృషి చేస్తామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల శభాష్ సర్వీస్

- పోయిన రెండున్నర తులాల బంగారు గొలుసు కేవలం 14 గంటల్లోనే స్వాధీనం!
- ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో పోలీసులు. ఎస్సై లక్ష్మారెడ్డి

ప్రజా వాయిస్ హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలో పోలీసులు ప్రదర్శించిన సమర్థత, వేగవంతమైన స్పందన ప్రజల నుంచి విశేష ప్రశంసలు అందుకుంటోంది. బస్టాండ్ సమీపంలోని కార్తీక మొబైల్ షాప్ వద్దకు వచ్చిన బూట్ల కవిత అనే మహిళ ద్విచక్రవాహనం ఎక్కుతున్న సమయంలో, తన రెండున్నర తులాల బంగారు నల్లపూసల గొలుసు ఉన్న నల్లరంగు పర్స్‌ను రోడ్డుపై జారవిడుచుకున్నారు. పర్స్ పోయినట్లు ఆలస్యంగా గుర్తించిన బాధితురాలు, షాపులోని సీసీ కెమెరాలను పరిశీలించగా కొందరు మహిళలు దానిని తీసుకెళ్లినట్లు తేలింది. వెంటనే ఆమె స్థానిక ఎస్ఐ పి. లక్ష్మారెడ్డికి ఫిర్యాదు చేయడంతో పోలీసులు మెరుపు వేగంతో రెస్పాండ్ అయ్యారు. ఫుటేజీ ఆధారంగా విచారణ చేపట్టి పర్స్ తీసుకెళ్లిన మహిళలను గుర్తించి, వారి వద్ద నుంచి బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు. సంఘటన జరిగిన 14 గంటల్లోనే ఎస్ఐ లక్ష్మారెడ్డి సమక్షంలో ఆ గొలుసును బాధితురాలికి సురక్షితంగా అందజేశారు. పోలీసుల అంకితభావానికి కృతజ్ఞతగా బాధిత దంపతులు ఎస్ఐ లక్ష్మారెడ్డి, కానిస్టేబుల్ సంజీవ్‌లను శాలువాతో సన్మానించి, మిఠాయిలు తినిపించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



దేవరుప్పుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తోటకూరి రమేష్

- గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.
- నూతన అధ్యక్షుడికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల శుభాకాంక్షలు

.ప్రజా వాయిస్/పాలకుర్తి నియోజకవర్గం/సెప్టెంబర్ 29జనగామ జిల్లా, దేవరుప్పుల:దేవరుప్పుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తోటకూరి రమేష్‌ను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు.నూతన నియామకంపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అనిల్‌కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య సజ్జన్, కిసాన్ సెల్ అధ్యక్షుడు గోపు సుధాకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్నతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

సుల్తాన్ పూర్ జేఎన్టీయూలో ర్యాగింగ్

- జూనియర్ విద్యార్థి పై ర్యాగింగ్ చేశారని ఆరోపణ
- బాధిత విద్యార్థిని చితకబాదిన సీనియర్లు
- జూనియర్ విద్యార్థులు జాతీయ రహదారిపై ఆందోళన
- ప్రిన్సిపల్ కు చెప్పిన పట్టించుకోలేదు
- గతంలో ఇలాంటి సంఘటనతోనే ఓ విద్యార్థి హాస్టల్ గదిలో ఆత్మహత్య చేసుకున్నాడు





ప్రజా వాయిస్ సంగారెడ్డి : సుల్తాన్పూర్ జవహర్ లాల్ నెహ్రూ ఇంజనీరింగ్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం బయటపడింది. గీత సీనియర్ విద్యార్థులు సెకండ్ ఇయర్ విద్యార్థిని పై చేయి చేసుకొని తీవ్రంగా గాయపరిచారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. దీంతో జెవిన్టియు సుల్తాన్పూర్ లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లా ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని సుల్తాన్పూర్ లో గల జవహర్లాల్ నెహ్రూ ఇంజనీరింగ్ కాలేజీలో సెకండ్ ఇయర్ చదువుతున్న రిత్విక్ (ఈఈఈ)ను అదే కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ర్యాగింగ్ చేశారు. దీంతో రిత్విక్ తన స్నేహితులకు చెప్పడంతో ప్రిన్సిపల్ కు సమాచారం ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోవాలేదని విద్యార్థులు ఆరోపించారు. ఇది బుధవారం రాత్రి జరిగిన సంఘటన. గురువారం ఉదయం సెకండ్ ఇయర్ విద్యార్థులకు జరిగిన విషయం తెలియడంతో తోటి విద్యార్థికి మద్దతుగా ఆందోళనకు దిగారు. ఒకరోజు ముందుగానే రిత్విక్ పై ర్యాగింగ్ చేస్తున్నారని ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసిన స్పందించలేదని... పైగా తమపైనే ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేస్తారా అంటూ అంటూ అతనిపై ఫైనల్ ఇయర్ విద్యార్థులు విచక్షణ రహితంగా దాడి చేశారని విద్యార్థులు ఆరోపించారు. దీంతో అతన్ని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలోకి తరలించి చికిత్స చేయిస్తున్నారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థులు బాధ్యులైన ఇద్దరు విద్యార్థులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కళాశాల విద్యార్థులు జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న జోగిపేట సి అనిల్ కుమార్ జరిగిన సంఘటన వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అప్పటికే ర్యాగింగ్ పాల్పడిన ఇద్దరు విద్యార్థులను క్యాంపస్ నుండి సస్పెండ్ చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ చెప్పాడని... ఇకమీదట ఇలాంటి సంఘటన పునరాగం కాకుండా పోలీస్ శాఖ తరపున తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన విద్యార్థులు వినకుండా ప్రిన్సిపల్ కు సమాచారం ఇచ్చిన చర్యలు తీసుకుపోకపోవడంతోనే విద్యార్థిపై దాడి చేశారని... ఎందుకు తక్షణమే కళాశాల ప్రిన్సిపల్ సస్పెండ్ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. విద్యార్థుల డిమాండ్లను తాము జిల్లా అధికారులతో పాటు ప్రభుత్వం తీసుకెళ్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

- వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఆర్.వీ.ఎం. చారిటబుల్ ట్రస్ట్ ఆసుపత్రిలో శిబిరం
- గుండె సంబంధిత రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు
- ఈసీజీ, 2డీ ఎకో, లిపిడ్ ప్రొఫైల్ , రక్తంలో చక్కెర పరీక్షలు
- కొంతమంది రోగులకు ఉచితంగా మందుల పంపిణీ
- గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు



ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :వరల్డ్ హార్ట్ డే సందర్భంగా గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ఆర్.వీ.ఎం. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోని 1,250 పడకల ఆసుపత్రిలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా సేవా భావంతో నిర్వహించిన ఈ శిబిరానికి పరిసర ప్రాంతాల నుంచి గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శిబిరంలో రోగులకు గుండె సంబంధిత వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈసీజీ, 2డీ ఎకో, లిపిడ్ ప్రొఫైల్ ద్వారా కొవ్వు పరీక్ష, ఆర్‌బీఎస్ ద్వారా రక్తంలో చక్కెర స్థాయిల పరీక్షలు చేశారు. పరీక్షల అనంతరం అవసరమైన కొంతమంది రోగులకు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురు రోగులకు ప్రయోజనం చేకూరిందని నిర్వాహకులు తెలిపారు. శిబిరానికి వచ్చిన పలువురు రోగులు తమలో దాగి ఉన్న గుండె సంబంధిత సమస్యలు పరీక్షల ద్వారా వెలుగులోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ముందస్తుగా గుండె సంబంధిత సమస్యలను గుర్తించేందుకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ఆర్.వీ.ఎం. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, గుండె వైద్య నిపుణులు డాక్టర్ భానుకిరణ్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్.వీ.ఎం. సీఈఓ దేవర కొండ శ్రీనివాసరావుతో పాటు ఆసుపత్రి సిబ్బంది, రోగులు పాల్గొన్నారు.

మహిళలు మహారాణులు కాదు మహా హంతకురాలు

- కాపు కాసి వృద్ధ మహిళను హత్య చేసి బంగారం ఎత్తుకెళ్లిన మహిళ అరెస్ట్
- జోగిపేట సిఐ అనిల్ కుమార్, ఎస్సై విశ్వజన్



ప్రజా వాయిస్,సంగారెడ్డి : మహిళలు అంటే మహారాణులు,.. వాళ్లు కుటుంబానికి ఆదర్శంగా ఉండే వాళ్ళు... కానీ ఆర్థిక పరిస్థితులు అమాయకురాలని అంతకురాలిగా మార్చింది . మహిళలంటే వంటింటికే పరిమితం అనుకుంటారు.. బరితెగిస్తే ప్రాణాలు సైతం తీసేందుకు కూడా వెనుకాడరు అని ఎందుకు నిదర్శనం పుల్కల్ పోలీసుల పరిధిలోని పెద్దరెడ్డిపేటలో జరిగిన సంఘటన. మండల పరిధిలోని పెద్దరెడ్డిపేట గ్రామానికి చెందిన పోచమ్మ (75) గత కొంతకాలంగా ఒంటరిగా జీవనం కొనసాగిస్తుంది. ఇది అదునుగా భావించి అదే గ్రామానికి చెందిన పట్నం నర్సమ్మ కుటుంబ పరిస్థితులు అంతగా బాగా లేకపోవడంతో ఎలాగైనా అడ్డదారులు సంపాదించుకోవాలన్న ఆశతో ఎదురుచూస్తుంది. తనకు ఉన్న ఒక్క కొడుకు మతిస్థిమితం సక్రమంగా లేని కారణంగా ఆస్పత్రి చుట్టూ తిరుగుతుంది. తన భర్త సైతం ఆరోగ్యంగా సక్రమంగా లేని కారణంగా తన కొడుకుతో పాటు భర్తకు మందులు తీసుకురావాలని పరిస్థితి నెలకొనడంతో అదే గ్రామంలో ఒంటరిగా నివాసముండే పోచమ్మ అనే వృద్ధురాలు ను సన్నిహితంగా ఉంటూ కొంతకాలం గడిపారు. దీంతో ఇటీవల ఒంటరిగా ఉన్న పోచమ్మ ఇంట్లోకి వెళ్లి మెడలో ఉన్న బంగారు ఆభరణాలను తీసే ప్రయత్నం చేయగా ఆమె నిరాకరించి ప్రతిఘటించడంతో నర్సమ్మ వీదిలేని పరిస్థితిలో ఆమె కొంగు తోనే గొంతు నలిని తంపి ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లింది. దీంతో పోలీసులకు అనుమానం రావడంతో సీసీ కెమెరాల ఆధారంగా అనుమానాస్పదంగా తిరుగుతున్న నరసమ్మను విచారణ చేయగా నరసమ్మ తాను చేసిన తప్పును ఒప్పుకొని జరిగిన విషయాన్ని పోలీసులకు తెలిపారు. దీంతో గురువారం జోగిపేట సిఐ అనిల్ కుమార్ నిందితురాలు నర్సంమ్మను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు .



విద్యుత్ షాక్ తో గేదె మృతి

- లక్ష రూపాయల నష్టం
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి

ప్రజా వాయిస్ / కోడకండ్ల, సెప్టెంబర్ 29: జనగామ జిల్లా, కోడకండ్ల మండలం, ఏడునూతుల గ్రామానికి చెందిన రైతు మహమ్మద్ ఖాజామియా కు చెందిన గేదె విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది.రైతు తెలిపిన వివరాల ప్రకారం, ఇంటి ఆవరణలోని బాత్రూమ్ కు విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసిన వైర్ తో కోతులు లాగడంతో వైర్ లూజ్ అయింది. దీంతో వైర్‌కు ఉన్న జాయింట్ తెగి ప్రమాదవశాత్తు గేదెపై పడింది. ఆ సమయంలో విద్యుత్ ప్రవాహం ఉండటంతో గేదెకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది.మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.1 లక్షకు పైగా ఉంటుందని రైతు తెలిపారు. ఈ ఘటనతో రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. సంబంధిత అధికారులు ఘటనను పరిశీలించి, నష్టపోయిన రైతుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందించాలని రైతు కోరుతున్నారు.

మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారం అవార్డు

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలు



ప్రజా వాయిస్ తలకొండపల్లి : విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో దేవకి గార్డెన్‌లో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి కల్వకుర్తి శాసన సభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, వారి సేవలను అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు దేశ భవిష్యత్తును నిర్మించే శిల్పులు అని, వారి అంకితభావం మరియు నిరంతర కృషి వల్లే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అన్నారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటు, ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేసి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యాభిమానులు తదితరులు పాల్గొన్నారు. 12 మంది ఉత్తమ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారిని సత్కరించడం ద్వారా విద్యా రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండేలా చర్యలు

- అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీరాములు



ప్రజా వాయిస్ గోదావరిఖని

యువత డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిస కాకుండా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మంగళవారం రామగుండంలోని డీ-అడిక్షన్ సెంటర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీ-అడిక్షన్ సెంటర్‌లో వైద్యం, కౌన్సెలింగ్, పునరావాస సేవలను పరిశీలించి, బాధితులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలు, మందుల లభ్యత, మౌలిక వసతులు, పారిశుధ్య పరిస్థితులను తనిఖీ చేశారు. రోగులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ రవీందర్‌రావు, ఆర్ఐ రాజేందర్, సీడీపీఓ రౌతు అలేఖ్య పటేల్, సీ-సెక్షన్ సూపరింటెండెంట్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



హామీలు అడిగితే అక్రమ కేసులా...

- ప్రతిపక్షాలను అణిచివేస్తున్న కాంగ్రెస్ సర్కార్

- మంథనిలో నియంతపాలనకు నిదర్శనమే అక్రమ కేసులు

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

ప్రజా వాయిస్ మంథని

అధికారం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగితే అక్రమ కేసులు పెట్టించడం కాంగ్రెస్ పార్టీ కి అలవాటేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంగళవారం పలు కేసులపై మంథని కోర్టులో నాయకులు,కార్యకర్తలతో హాజరైన ఆయన మాట్లాడుతూ మానీఫెస్టో కమిటి చైర్మన్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఆరు గ్యారంటీలు,420హమీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని, హమీలు అమలు చేయాలని కోరితే అక్రమంగా కేసులు పెట్టిస్తూ ప్రతిపక్షాలను అణిచివేస్తున్నారని అన్నారు. రాష్ట్రంతో పాటు మంథనిలో నియంత పాలన కొనసాగుతుందని, ఇందుకు తమపై నమోదైన అక్రమ కేసులే నిదర్శనమని అన్నారు. మూడేళ్ల ప్రజాపాలనలో ప్రజలకు తీరని అన్యాయమే జరుగుతుందని, ప్రశ్నించేవారి నోరు మూయించేలా పోలీసులను అడ్డం పెట్టుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా ఎంత ఇబ్బంది పెట్టినా ప్రజల పక్షాన మానీఫెస్టోలోని హమీలు అమలు చేసే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని ఆయన ఈ సందర్భంగా స్పష్టంచేశారు.

100 గజాల్లో ఆరు అంతస్తులు అధికారుల నిఘా ఎక్కడ.?

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణమంటున్న స్థానికులు

నోటీసులతో సరిపెడతారా.? కూల్చివేస్తారా.?

మరో అంజయ్య నగర్ ఘటన కావాల్సిందేనా.?

ప్రజా వాయిస్//రాజేంద్రనగర్:



చిన్న స్థలంలో భారీ నిర్మాణం,పర్యవేక్షణ మాత్రం అంతంతమాత్రమేనా.? రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బండ్లగూడ జాగిర్ మాధవినగర్‌లో సుమారు 100 గజాల స్థలంలో ఆరు అంతస్తుల భవనం నిర్మిస్తున్న వ్యవహారం స్థానికుల్లో ఆందోళనకు కారణమవుతోంది.నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా ఉందా.? అనుమతులు ఉన్నాయా.? భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా.? అనే ప్రశ్నలు స్థానిక ప్రజల్లో తలెత్తుతున్నాయి.నిర్మాణ పనులు కొనసాగుతున్నా సంబంధిత అధికారులు ముందుగానే ఎందుకు అడ్డుకోలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. భవనం పూర్తయ్యే వరకు చూస్తూ,ఆ తర్వాత చర్యలు తీసుకుంటే ప్రయోజనం ఏమిటని నిలదీస్తున్నారు. గతంలో అంజయ్యనగర్‌లో చోటుచేసుకున్న ఘటనను గుర్తు చేస్తూ,మరో ప్రమాదం జరిగే వరకు అధికారులు వేచి చూడొద్దని కోరుతున్నారు.అయితే నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా నిర్మాణం కొనసాగితే బాధ్యత ఎవరిది.? అక్రమ నిర్మాణాలను నిర్మాణ దశలోనే అడ్డుకోవాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో ఎంతవరకు పర్యవేక్షిస్తున్నారన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.నోటీసులతో వ్యవహారం ముగుస్తుందా.? లేక అధికారులు చెప్పినట్లుగా కూల్చివేత చర్యలు నిజంగానే అమలవుతాయా అన్నది వేచి చూడాలి.

నోటీసులు ఇచ్చాం' చర్యలు తప్పవు

ఈ వ్యవహారంపై రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సురేందర్‌రెడ్డి స్పందిస్తూ,నిర్మాణ యజమానికి ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణంపై పరిశీలన అనంతరం కూల్చివేత చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

ఘనంగా నల్లెల్ల పుట్టినరోజు వేడుకలు

నల్లెల్ల కుమారస్వామి ఆశయాలు, సేవలు చిరస్మరణీయం..

కుంజా సూర్య,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

ప్రజల కోసం నిరంతరం పనిచేసిన నాయకుడు నల్లెల్ల భానోత్ రవిచందర్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి: అభిమానులు

ప్రజా వాయిస్ ములుగు జిల్లా, సెప్టెంబర్ 29:/

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కీ.శే. నల్లెల్ల కుమారస్వామి 65వ జయంతి సందర్భంగా ములుగు'లోని ఆయన నివాసంలో చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నల్లెల్ల కుమారస్వామి ప్రజా జీవితంలో అందించిన సేవలను స్మరించుకున్నారు.

రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య మాట్లాడుతూ..... నల్లెల్ల కుమారస్వామి కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు అంకితభావంతో సేవలందించిన నాయకుడని అన్నారు. ప్రజా సమస్యలను తన సమస్యలుగా



భావించి వాటి పరిష్కారం కోసం కృషి చేశారని తెలిపారు. ఆయన చూపిన సేవా మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మాట్లాడుతూ..... నల్లెల్ల కుమారస్వామి ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నాయకుడని అన్నారు. ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రత్యేకమైనదని తెలిపారు.

అనంతరం అభిమానులు మాట్లాడుతూ..... నల్లెల్ల కుమారస్వామి రాజకీయ జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేశారని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. అలాగే నాయకులు, కార్యకర్తలు నల్లెల్ల కుమారస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ముశినేపల్లి కుమార్ గౌడ్, ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లావుడ్య రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోగిల రాంబాబు, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పిట్టల రాధిక, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు కుక్కల నాగరాజు ముదిరాజ్, గంద్రత్ జయాకర్, మావురపు తిరుపతి రెడ్డి, గందె శ్రీను, హట్కర్ ప్రశాంత్, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

రూ.2 లక్షల సుపారీ.. తమ్ముడి దారుణ హత్య.!

ఆస్తి కోసం అన్న పక్కా ప్లాన్

కిరాయి హంతకులతో గొడ్డలితో నరికించి..

మృతదేహం దహనం

గుప్త నిధుల పేరుతో అడవిలోకి తీసుకెళ్లి హత్య

ముగ్గురు నిందితుల అరెస్ట్.. ఆయుధాలు, నగదు, వాహనాలు స్వాధీనం

ప్రజావాయిస్/మంచిర్యాల క్రైమ్:

ఆస్తి కోసం రక్తసంబంధాన్నే మరిచిపోయాడు. కన్న తమ్ముడిని అడ్డు తొలగించుకునేందుకు అన్న రూ.2 లక్షల సుపారీ ఇచ్చి కిరాయి హంతకులతో హత్య చేయించిన ఘటన మంచిర్యాల జిల్లాలో కలకలం రేపింది. తమ్ముడిని నమ్మించి గుప్త నిధుల పేరుతో అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి గొడ్డలితో దారుణంగా నరికి చంపారు. అనంతరం ఆనవాళ్లు లేకుండా మృతదేహంపై పెట్రోల్ పోసి దహనం చేశారు. కోటపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు మీడియాకు వెల్లడించారు.

ఆస్తి వివాదమే కారణం

నీల్వాయి గ్రామానికి చెందిన కుడుకుల శ్రీనివాస్, రాజేష్



అన్నదమ్ములు. కొంతకాలంగా భూములు, ఇళ్ల స్థలాల విషయంలో ఇద్దరి మధ్య వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో తమ్ముడు శ్రీనివాస్‌ను హత్య చేయాలని రాజేష్ నిర్ణయించుకున్నట్లు పోలీసులు తెలిపారు. తన బామ్మర్ది గోదరి సమ్మయ్య, కిష్టస్వామితో కలిసి రూ.2 లక్షలకు హత్యకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు.

గుప్త నిధుల పేరుతో..

ఈ నెల 20న శ్రీనివాస్ చెన్నూరు వస్తున్న విషయం తెలుసుకున్న నిందితులు పథకం అమలు చేశారు. సమ్మయ్య శ్రీనివాస్‌తో కలిసి మద్యం సేవించి, అనంతరం 'సోమనపెల్లి అటవీ ప్రాంతంలో గుప్త నిధులు ఉన్నాయి.. తవ్వి బంగారం తీసుకుందాం' అంటూ నమ్మించి అడవిలోకి తీసుకెళ్లాడు. అక్కడ కొంత దూరం వెళ్లిన తర్వాత వెంట తెచ్చుకున్న గొడ్డలితో శ్రీనివాస్‌పై దాడి చేశాడు. మెడ, చేతులు, కాళ్లపై విచక్షణారహితంగా నరికి హతమార్చినట్లు పోలీసులు తెలిపారు.

ఆనవాళ్లు లేకుండా దహనం

హత్య అనంతరం మృతదేహంపై పెట్రోల్ పోసి అక్కడే తగలబెట్టి నిందితులు పరారయ్యారు. ఈ నెల 21న శ్రీనివాస్ కనిపించడం లేదంటూ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదైంది. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలతో సమ్మయ్యను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అనంతరం మిగిలిన నిందితులను కూడా అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు ఏసీపీ తెలిపారు.

హత్యాయుధాలు.. నగదు స్వాధీనం

నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన గొడ్డలి, రెండు మోటార్‌సైకిళ్లు, సెల్‌ఫోన్లు, రూ.60 వేల నగదు, రక్తపు మరకలున్న దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వెల్లడించారు. కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు.

తోడబుట్టినవాడే యమడైయ్యాడు

రూ. 2 లక్షల సుపారీ ఇచ్చి తమ్ముడిని హత్య చేయించిన అన్న అరెస్ట్

ప్రజా వాయిస్ /మంచిర్యాల క్రైమ్

?మంచిర్యాల జిల్లా కేంద్రంలో నీల్వాయి మానవత్వం మంటగలిసింది. కడుపున పుట్టిన బంధాలు, రక్తసంబంధాలు ఆస్తి ముందు కరిగిపోయాయి. ఆస్తి వివాదాల నేపథ్యంలో కన్న తమ్ముడినే నమ్మించి, సుపారీ ఇచ్చి కిరాయి హంతకులతో దారుణంగా నరికించి, అటవీ ప్రాంతంలో దహనం చేసిన భయానక ఘటన మంచిర్యాల జిల్లాలో కలకలం రేపింది. కోటపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంచలన హత్యకు సంబంధించిన వివరాలను జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు మీడియా సమావేశంలో వెల్లడించారు.నీల్వాయి గ్రామానికి చెందిన కుడుకుల శ్రీనివాస్, రాజేష్‌లు అన్నదమ్ములు. వీరిద్దరి మధ్య గత కొంతకాలంగా భూములు, ఇళ్ల స్థలాల విషయమై వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ గొడవలతో తమ్ముడు శ్రీనివాస్‌ను అడ్డు తొలగించుకోవాలని అన్న రాజేష్ పక్కా పథకం రచించాడు. ఇందుకు తన బామ్మర్ది గోదరి సమ్మయ్యతో పాటు కిష్టస్వామితో మాట్లాడి రూ. 2 లక్షల సుపారీ కుదుర్చుకున్నాడు.ఈ నెల 20న శ్రీనివాస్ చెన్నూరు వస్తున్నట్లు తెలుసుకున్న నిందితులు ప్లాన్ అమలు చేశారు. సమ్మయ్య శ్రీనివాస్‌తో కలిసి మద్యం సేవించాడు. ఆ తర్వాత 'సోమనపెల్లి అటవీ ప్రాంతంలో గుప్త నిధులున్నాయి, తవ్వి బంగారం తీద్దాం' అంటూ నమ్మించి అతడిని అడవిలోకి తీసుకెళ్లాడు. కొంత దూరం వెళ్లాక సమ్మయ్య తన వెంట తెచ్చుకున్న గొడ్డలితో శ్రీనివాస్ మెడ, చేతులు, కాళ్లపై విచక్షణా రహితంగా నరికాడు. శ్రీనివాస్ ప్రాణభయంతో తప్పించుకోవడానికి ప్రయత్నించినప్పటికీ వదలని నిందితులు అతి కిరాతకంగా హతమార్చారు. అనంతరం మృతదేహానికి ఎలాంటి ఆనవాళ్లు దొరకకుండా పెట్రోల్ పోసి అక్కడే తగలబెట్టి పరారయ్యారు.ఈ నెల 21న శ్రీనివాస్ కనిపించడం లేదంటూ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. టెక్నికల్ ఎవిడెన్స్



ఆధారంగా సమ్మయ్యను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజాలు బయటపడ్డాయి. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు.

నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన గొడ్డలి, రెండు మోటార్ సైకిళ్లు, సెల్ ఫోన్లు, రూ. 60 వేల నగదు, రక్తపు మరకలు ఉన్న దుస్తులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ముగ్గురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించి, ప్రతిభ కనబరిచిన పోలీసు బృందాలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఆర్టీసీ కార్మిక సంఘ ఎన్నికల్లో టీఎంయూ ఏ అశ్వద్ధామ రెడ్డి

బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి

- బాణం గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలి

- ఆర్టీసీ కార్మిక సంఘాలను సర్వనాశనం చేసిన రాక్షసుడు కేసీఆర్

- కాంగ్రెస్ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి

ప్రజా వాయిస్, దుబ్బాక :

తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల సందర్భంగా టీఎంయూ అశ్వద్ధామ రెడ్డి బలపరిచిన బాణం గుర్తుకు ఓటు వేసి అక్టోబర్ 9న జరగబోయే ఎన్నికల్లో కార్మిక సోదరులు మన మంచి చెడుల కోసం పట్టించుకునే నాయకున్ని ఎన్నుకొని డిపో అభివృద్ధి కొరకు పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు , నూతనంగా ఎన్నికైన ఆర్టీసీ దుబ్బాక డిపో గౌరవ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ కు సన్మాన కార్యక్రమం నిర్వహించిన ఆర్టీసీ యూనియన్ నాయకులు అనంతరం దుబ్బాక నూతన ఎన్నికల కార్యాలయం వద్ద ఆర్టీసీ కార్మికులతో కలిసి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆర్టీసీ కార్మిక ఎన్నికల జెండాను ఆవిష్కరించారు . దుబ్బాక లో ఏర్పాటు చేస్తున్న డిపో ఎన్నికల నూతన కార్యాలయ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని కార్మిక జెండాను ఆవిష్కరించి ఆర్టీసీ కార్మికులతో కలిసి సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆర్టీసీని అన్ని రంగాలలో బలోపేతం చేస్తామని ఆర్టీసీ కార్మికుల జీవితాలలో వెలుగులో నింపి ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉంటామని ప్రభుత్వానికి నివేదికను కూడా పంపుతామని ఆయన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస్ సెక్రటరీ మహేందర్ రెడ్డి ప్రెసిడెంట్ లు కలిసి డిపో అభివృద్ధి కొరకై సహకారం ప్రభుత్వం తరపునుండి ఉండాలని వినతి పత్రం అందజేసి కోరారు బస్సు డిపోకు పూర్తిస్థాయి డిఎం ను నియమించాలని తమ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఒక న్యాయం చేయాలని కోరారు . రాష్ట్ర నాయకులు శాఖయ్య, జిల్లా అధ్యక్షులు



ఎమ్మార్ కే రావు, దుబ్బాక డిపో అధ్యక్షులు దొడ్ల శ్రీనివాస్, దుబ్బాక డిపో సెక్రెటరీ మహేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఆర్టీసీ సీనియర్ నాయకులు అజీముద్దీన్ ,లింగం ,ఆర్టీసీ కార్మికులు ఆర్టిరెడ్డి ,ఏవి రెడ్డి ,తిరుపతి ,కనుకయ్య ,సిద్ధిరాంరెడ్డి, కేసి.శేఖర్, ఆశయ్య,నజీముద్దీన్ తదితర కార్మిక సోదరులు పాల్గొన్నారు

ఈశ్వరీ కృపా వృద్ధాశ్రమంలో ఘనంగా సేవా సంకల్ప్ అభియాన్

- వృద్ధులకు పండ్ల పంపిణీ, అన్నదానం
- మోదీ జన్మదిన పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమం
- పాల్గొన్న ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి



ప్రజా వాయిస్ గోదావరిఖని

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం వీర్లపల్లిలోని ఈశ్వర కృపా వృద్ధాశ్రమంలో బీజేపీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశ్రమ నివాసులను ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వారికి స్వయంగా భోజనాలు వడ్డించి, ఆశ్రమవాసులతో కొంత సమయం గడిపారు.

ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సేవా సంకల్పం పేరుతో ప్రజాసేవా కార్యక్రమాలుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వయోధికులను గౌరవించి, వారిలో ఆప్యాయతానురాగాలు నింపడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని పేర్కొన్నారు. వృద్ధుల అవసరాలు తెలుసుకుని వారికి అండగా నిలవడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 8వ కాలనీ బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్, జిల్లా సీనియర్ నాయకులు మూకిరి రాజు, కందుల పోచం, ఆకుల కుమార్ గౌడ్, లింగం నాయక్, జంజర్ల శ్రీనివాస్, కండే సాగర్, ఐలవేని అనిల్ కుమార్, జక్కన బాలు, ఏరుకొండ తిరుపతి, బూడిద హర్ష, అంగలి సంతోష్, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

హృదయ ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

ప్రపంచ హార్ట్ దినోత్సవ అవగాహన ర్యాలీలో వక్తల పిలుపు

ఆరోగ్యకరమైన ఆహారం.. నిత్య వ్యాయామంతో గుండెను కాపాడుకోవాలి





మేడ్చల్ / ప్రజా వాయిస్ :

ప్రపంచ హార్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడిసిటీ హాస్పటల్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనపూర్‌లో హృదయ ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఘనపూర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ హనుమాన్ టెంపుల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొని గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఘనపూర్ కౌన్సిలర్ నునావత్ పార్వతి తార్య నాయక్ మాట్లాడుతూ.... మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. పొగతాగడం, ఇతర అనారోగ్యకరమైన అలవాట్లకు దూరంగా ఉండటం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రజల్లో హృదయ ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.కమ్యూనిటీ మెడిసిన్ హెచ్ఓడీ డాక్టర్ ఇనాక్షి మాట్లాడుతూ.. ఆరోగ్యమే ప్రతి వ్యక్తికి ప్రధాన సంపద అని అన్నారు. గుండెపోటుకు సంబంధించిన లక్షణాలను ముందుగానే గుర్తించి, వెంటనే వైద్య సహాయం పొందడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా యువత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిత్య శారీరక వ్యాయామం, సమతుల్య ఆహారం, ఒత్తిడి నియంత్రణను జీవనశైలిలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పవన్ శర్మ, వైద్యులు సమీర్, అజిల, ఐశ్వర్య, స్వప్న, మార్కెటింగ్ మేనేజర్ కుమారస్వామి, సంజయ్, నాగార్జున, నవీన్, రాజు, చేరాలు, సాయికుమార్, బాలకృష్ణ, మల్లికార్జున్, కవిత, అభిషేక్ తదితరులతో పాటు మెడిసిటీ హాస్పటల్స్ వైద్య సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రీని వేగవంతం చేయాలి

త్వరలోనే 70 శాతం లక్ష్యాన్ని అధిగమించాలి : కలెక్టర్ మను చౌదరి





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కలెక్టరేట్ / ప్రజా వాయిస్ :

జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసి, త్వరలోనే 70 శాతం లక్ష్యాన్ని అధిగమించేలా క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలు సన్నాహాలు, రైతుల సంక్షేమంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... ధాన్యం కొనుగోళ్లను సజావుగా, వేగవంతంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి మండలానికి కనీసం ఒక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు అవసరమైన స్థలాలను ముందుగానే గుర్తించడంతో పాటు, ధాన్యం రవాణాలో ఎలాంటి ఆలస్యం జరగకుండా ప్రత్యామ్నాయ గోదాములు, అదనపు నిల్వ స్థలాలను గుర్తించాలని ఆదేశించారు.అన్ని కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, టార్పాలిన్ షీట్లు, సుత్తిలి, మాయిశ్చర్ మీటర్లు, ఆటోమేటిక్ క్లీనింగ్ మిషన్లు తదితర అవసరమైన సామగ్రిని పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని గోదాములకు తరలించేందుకు సరిపడా వాహనాలను ముందుగానే సిద్ధం చేయాలని రవాణా కాంట్రాక్టర్లను ఆదేశించారు. గోదాముల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ సమయంలో ట్రాఫిక్ నిరీక్షణ, కూలీల కొరత వంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్లతో సమన్వయం చేసుకుని ధాన్యం ఆరబెట్టేందుకు కొనుగోలు కేంద్రాల సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఖాళీ స్థలాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులను అప్రమత్తం చేయాలని, వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు రైతులకు చేరవేస్తూ ధాన్యం తడవకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల సమయంలో ఏవైనా సమస్యలు తలెత్తితే రైతులతో అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జులు ఓపికగా, సానుకూలంగా వ్యవహరిస్తూ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది, రవాణా కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారు తెలిపిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, అవసరమైన మేరకు వ్యవసాయ యంత్ర పరికరాలను అందుబాటులోకి తీసుకువస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా సివిల్ సప్లై డీఎం సుగుణ బాయి, సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జులు, రవాణా కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రసవం వేళ ఊపిరి కష్టమైనా..తల్లీబిడ్డను కాపాడిన వైద్యులు

పోలియోతోపాటు ఊపిరితిత్తుల వ్యాధి.. పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో 37 ఏళ్ల గర్భిణి

34 వారాల గర్భంతో తీవ్ర శ్వాస సమస్య.. ఐసీయూలో చికిత్స

బహుళ విభాగాల వైద్యుల సమన్వయంతో సురక్షిత ప్రసవం.. 2.2 కిలోల మగ శిశువు జననం

ప్రజా వాయిస్,కోదాడ:

ఒకవైపు గర్భం.. మరోవైపు తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యలు.. దీనికి తోడు పల్మనరీ హైపర్‌టెన్షన్.. ఇలాంటి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో 37 ఏళ్ల గర్భిణికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా ప్రసవం నిర్వహించారు. తల్లీబిడ్డను క్షేమంగా కాపాడారు. మంగళవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జోష్ణ ఈ వివరాలను వెల్లడించారు.చిన్ననాటి నుంచే పోలియోతో బాధపడుతున్న సదరు మహిళకు కైఫోస్కోలియోసిస్, రిస్ట్రిక్టివ్ లంగ్ డిసీజ్, టైప్--2 రెస్పిరేటరీ ఫెయిల్యూర్‌తోపాటు పల్మనరీ హైపర్‌టెన్షన్ సమస్యలు ఉన్నాయి. 34 వారాల 4 రోజుల గర్భంతో తీవ్రమైన శ్వాస ఇబ్బందికి గురికావడంతో ఆమెను ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఐసీయూలో ఉంచి బైపాప్ శ్వాస సహాయం అందిస్తూ వైద్యులు నిరంతరం పర్యవేక్షించారు.



సమన్వయంతో సిజేరియన్..

పల్మనాలజీ, కార్డియాలజీ, గైనకాలజీ, అనస్థీషియా, నియోనాటాలజీ విభాగాలకు చెందిన నిపుణులు సమన్వయంతో చికిత్స అందించారు. అత్యంత జాగ్రత్తల మధ్య రీజినల్ అనస్థీషియా ద్వారా సిజేరియన్ నిర్వహించారు. దీంతో 2.2 కిలోల బరువున్న మగ శిశువు సురక్షితంగా జన్మించాడు. ప్రసవం అనంతరం కూడా తల్లిని ఐసీయూలో ఉంచి బైపాప్ కొనసాగించారు. ఆరోగ్యం మెరుగుపడిన అనంతరం ఆమెను డిశ్చార్జి చేశారు.అత్యంత క్లిష్టమైన హైరిస్క్ గర్భధారణను వివిధ విభాగాల వైద్యుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. సమావేశంలో డాక్టర్లు రామకృష్ణ, యుగంధర్ బట్టు, మేనేజింగ్ డైరెక్టర్ వాసు కిరణ్‌రెడ్డి, వెంకటరత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



హ్యాండ్‌బాల్ పోటీల్లో కోటపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

జోనల్ స్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

ప్రజా వాయిస్. కోటపల్లి/చెన్నూరు.

మంచిర్యాల జిల్లా చెన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన అండర్-14 విభాగం బాలురు, బాలికల జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీల్లో కోటపల్లి (ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా)మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన చటారి శ్రీచరణ్. వర్షిణి, అంజలిదేవి లతో పాటు చటారి శ్రీచరణ్ అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) జనగామ రాజయ్య విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు క్రీడల్లోనూ రాణిస్తూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం అభినందనీయమని హెచ్ఎం పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు కొనియాడారు.

ఆల్ ఇండియా కరాటే పోటీలలో గౌతం హవా

కరాటే, ఫైటింగ్ లో గోల్డ్ మెడల్, సిల్వర్ మోడల్ సాధించిన గౌతమ్



ప్రజా వాయిస్ వరంగల్:

ముంబైలో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్నేషనల్ పెప్సికో కరాటి ఛాంపియన్షిప్ లో ఉమ్మడి వరంగల్ యూ-13 విభాగంలో అదే జిల్లాలోని ఏసి రెడ్డి నగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ఆకారపు గౌతమ్ (బ్లాక్ బెల్ట్)కు కరాటా లో గోల్డ్ మెడల్, ఫైటింగ్ లో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా గౌతమ్ తండ్రి ఆకారపు కరుణాకర్ మాట్లాడుతూ ముంబైలో జరిగిన కరాటే పోటీల్లో గెలుపొంది గోల్డ్ మెడల్, సిల్వర్ మోడల్ సాధించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా కరాటే పోటీల్లో పాల్గొని గెలుపొందిన గౌతమ్ ను పలువురు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కరాటే చీఫ్ హస్సేన్ మహమ్మద్, ఇస్మాయిల్, తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ ఊరుగొండ చంద్రశేఖర్, తుమ్మల పరమేశ్వరి శివ, షోటోకన్, కరాటే అకాడమీ చీఫ్ నూనె శివకుమార్ తదితరులు గౌతం అభినందనలు తెలిపారు.



క్రీడా స్ఫూర్తితో... ప్రతిభకు పట్టం

- విజేతలకు బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్మన్

ప్రజా వాయిస్, సుల్తానాబాద్ :

సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం రెండు రోజులుగా సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలు మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఆయా క్రీడాంశాల్లో ప్రతిభ కనబరుస్తూ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు క్రీడలకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతోపాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభను మెరుగుపరుచుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల స్థాయి నుంచి వివిధ దశల్లో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తదుపరి స్థాయి పోటీల్లో మరింత మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, నోడల్ ఆఫీసర్ శోభారాణి, జోనల్ కన్వీనర్ దాసరి రమేష్, మండల కన్వీనర్ ప్రణయ్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





పూల సాగుతో అధిక లాభాలు

ఉద్యాన విస్తరణ అధికారి అన్వేష్

ప్రజా వాయిస్, కోరుట్ల:

ఉద్యానశాఖ సూచనలతో పూల సాగు చేపట్టి రైతులు అధిక లాభాలు గడించవచ్చని ఉద్యాన విస్తరణ అధికారి (హెచ్ఈఓ) అన్వేష్ తెలిపారు. మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో రైతు కడతల రాజు సాగుచేస్తున్న బంతి పూల తోటను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ.. రైతు కడతల రాజు ఉద్యాన శాఖ అధికారుల సలహాలతో రెండు ఎకరాల్లో బంతి పూల సాగు చేపట్టారని పేర్కొన్నారు. ప్రస్తుతం తోటలో పూల దిగుబడి ప్రారంభమైందని, సరిగ్గా పండుగ సమయానికి పూర్తిస్థాయిలో దిగుబడి వచ్చి రైతుకు మంచి ఆదాయం సమకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ఎల్నినో పరిస్థితుల దృష్ట్యా రైతులు కేవలం వరి పంటపైనే ఆధారపడకుండా తక్కువ నీటితో, ఎక్కువ డిమాండ్ ఉండే ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని సూచించారు. పూల తోటలు సాగు చేసే రైతులకు ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీలు కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. ఇతర రైతులు సైతం రాబోయే సీజన్లను దృష్టిలో ఉంచుకుని, వాతావరణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని కోరారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకుంటూ అధిక ఆదాయం పొంది ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.





ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రజారోగ్య వైద్య సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ ఆకస్మిక తనిఖీ

ప్రజా వాయిస్ మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య వైద్య సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్ మహబూబాబాద్ జిల్లాలోని చిన్నగూడురు మండలం ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టిక, ల్యాబొరేటరీ సేవలు, రోగులకు అందుబాటులో ఉన్న మందుల నిల్వలు మరియు పంపిణీ వివరాలను పరిశీలించారు. అలాగే గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల ప్రోత్సాహం, ప్రజలకు అందిస్తున్న వివిధ ఆరోగ్య సేవలపై సమీక్ష నిర్వహించారు.అదేవిధంగా కేంద్ర ఆరోగ్య పథకాల అమలు, సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా మలేరియా, డెంగ్యూ జ్వరాల నివారణ మరియు నియంత్రణ చర్యలపై అధికారులతో సమీక్షించారు.జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలలో నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ మహబూబాబాద్ జిల్లా రాష్ట్రస్థాయిలో ముందంజలో ఉండేలా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ కి సూచనలు, సలహాలు అందించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ఉగ్గం పల్లి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్,మర్రిపెడ వైద్యాధికారి డాక్టర్ రవి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర

- ఆంగ్ల భాష ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం

- అడ్డగూడూరు ప్రధానోపాధ్యాయులు వెంకటాద్రి

ప్రజా వాయిస్/అడ్డగూడూరు:

సమాజ నిర్మాణంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల –అడ్డగూడూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పత్తి వెంకటాద్రి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అడ్డగూడూరు, మోత్కూరు, ఆత్మకూరు, గుండాల మండలాల ప్రాథమికోన్నత పాఠశాల స్థాయి ఇంగ్లీష్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆంగ్ల భాషలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా ఎంపికైన ఇండ్ల రాంప్రసాద్ ను (జెడ్పీ.హెచ్.ఎస్ మోత్కూరు), ఆత్మకూరు మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా ఎంపికైన ధీరావత్ అచ్చు నాయక్ ను (జెడ్పీ.హెచ్.ఎస్ పల్లెపహాడ్) మరియు (జెడ్పీ హెచ్ ఎస్ మోత్కూరు) ఆంగ్ల భాష ఉపాధ్యాయుడు మేకల శివకుమార్ రాసిన పద్యం 8వ తరగతి ఇంగ్లీష్ వర్క్ బుక్ లో ప్రచురితమైన సందర్భంగా వారిని ఆయన శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి విద్యా రంగంలో మరెన్నో అవార్డులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు రాంప్రసాద్, లింగస్వామి, జోసెఫ్, స్వప్న మరియు అడ్డగూడూరు, ఆత్మకూరు, గుండాల, మోత్కూరు మండలాల ఆంగ్ల భాష ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వీరనారికి అవమానం సహించం..!

అంత్యక్రియలకు వెళ్లొచ్చి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చాకలి ఐలమ్మ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేసిన బీఆర్ఎస్ నాయకులు

ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని సెప్టెంబర్ 27న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆవిష్కరించారు.అయితే, ఈ కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే ఓ మృతురాలి అంత్యక్రియల్లో పాల్గొని, నేరుగా వచ్చి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించడం పట్ల మండలంలోని వివిధ గ్రామాల రజక సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సంప్రదాయాలు, ఆచారాలను పక్కనబెట్టి విగ్రహావిష్కరణ చేయడం తమ మనోభావాలను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని మండిపడ్డారు.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్రి నరసింహలిలి ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేసి, పూలమాలలు వేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మను మేము కేవలం ఒక విగ్రహంగా కాకుండా పోరాట స్ఫూర్తికి ప్రతీకగా, ఎంతో గౌరవంగా భావిస్తాం. రజక బిడ్డలు ఎన్నో రోజులు శ్రమించి, ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసింది. వీరనారి చాకలి ఐలమ్మ జీవితాంతం అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి మహిళా లోకానికి, బహుజన వర్గాలకు స్ఫూర్తిగా నిలిచారు. అలాంటి మహనీయురాలి విగ్రహం విషయంలో సంప్రదాయాలు పాటించాల్సిన అవసరం ఉంది. మా మనోభావాలకు జరిగిన అవమానానికి నిరసనగానే విగ్రహాన్ని పాలతో శుద్ధి చేశాం.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులతో పాటు బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు పాలెం వీరేష్, చెరుకుపల్లి బీరయ్య, మేకల రామ నరసయ్య, కత్తుల జ్యోతి వాసు, అంతటి భాగ్యలక్ష్మి, చింతకింది ఉషమ్మ, మాధవి, మాజీ సర్పంచులు కట్టెల బిక్షపతి, కత్తుల సురేష్, వీరమల్ల జంగయ్య, రాచకొండ గిరిబాబు,పానుగోతు తరుణ్ నాయక్,పగిళ్ల శ్రీకాంత్, ఎడ్ల సత్తయ్య, వలిగొండ యాదయ్య, రావుల ఎల్లయ్య, బోడ రాజు తదితరులు పాల్గొన్నారు.



నేలకొండపల్లి మహిళల వ్యాపార విజయాలు ఆదర్శనీయం!

తహసీల్దార్ కార్యాలయంలో స్త్రీశక్తి జిరాక్స్, టీ స్టాల్‌ను సందర్శించిన 5 రాష్ట్రాల అధ్యయన బృందం

దివ్యాంగులైనా ఆత్మవిశ్వాసంతో స్వయం ఉపాధి.. స్ఫూర్తిదాయకమన్న అధికారులు

యూనిట్ ఏర్పాటుకు కృషి చేసిన ఏపీఎం సురేంద్రబాబుకు ప్రత్యేక అభినందనలు

ప్రజా వాయిస్ ఖమ్మం:

స్వయం సహాయక సంఘాల మహిళలు వంటింటికే పరిమితం కాకుండా, వినూత్న వ్యాపారాలతో ఆర్థిక స్వావలంబన సాధించడం అభినందనీయమని హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రతినిధులు కొనియాడారు. ఎన్ఐఆర్‌డీలో శిక్షణ పొందుతున్న త్రిపుర, నాగాలాండ్, మహారాష్ట్ర, అస్సాం, మిజోరం రాష్ట్రాలకు చెందిన అధికారుల అధ్యయన బృందం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మంగళవారం ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలో పర్యటించింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న వన్ స్టాప్ ఫెసిలిటీ కార్యక్రమం ద్వారా మహిళలు నెలకొల్పిన పలు సూక్ష్మ వ్యాపార యూనిట్లను వేడుకలు, వివాహాలకు ఏర్పాటు చేసే సౌండ్ సిస్టం, డెకరేషన్ యూనిట్, అత్యాధునిక డిజైన్లతో కూడిన బొటిక్ యూనిట్, మహిళలు నడుపుతున్న కర్రీ పాయింట్స్, హోటల్ నిర్వహణ, ఆధునిక మార్కెట్ అవసరాలకు తగ్గ హెర్బల్ ప్రొడక్ట్స్, స్కిన్ కేర్ యూనిట్లను సందర్శించారు.ప్రభుత్వ







కార్యాలయాల ప్రాంగణంలో స్త్రీ శక్తి టీస్టాల్, తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో స్త్రీశక్తి జిరాక్స్ కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్న దివ్యాంగ దంపతులు పగిడికత్తుల సుమలత, జానకిరామ్‌లను ఎన్ఐఆర్‌డీ బృందం ప్రత్యేకంగా అభినందించింది. వైకల్యాన్ని చూసి కుంగిపోకుండా, ప్రభుత్వ సహకారంతో కంప్యూటర్, ప్రింటింగ్, జిరాక్స్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చి సొంత కాళ్లపై నిలబడటం ఎంతో గర్వకారణమని అధికారులు కొనియాడారు. వారి పనితీరు, కార్యాలయానికి వచ్చే ప్రజలకు అందిస్తున్న వేగవంతమైన సేవలను అడిగి తెలుసుకుని అభినందనలు తెలిపారు. దివ్యాంగులైన ఈ దంపతులను గుర్తించి, వారిలో మనోధైర్యాన్ని నింపి, తహసీల్దార్ కార్యాలయం వంటి కీలక ప్రాంతంలో ఈ స్త్రీశక్తి జిరాక్స్, టీ స్టాల్ యూనిట్లు మంజూరు చేయించి గ్రౌండింగ్ చేయడంలో స్థానిక ఏపీఎం సురేంద్రబాబు చూపిన చొరవ, నిబద్ధతను ఎన్ఐఆర్‌డీ ప్రతినిధులు, సెర్ప్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు. అట్టడుగు వర్గాలకు నిజమైన సాధికారత కల్పించడంలో ఇటువంటి క్షేత్రస్థాయి అధికారుల కృషి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు.అనంతరం మండల సమాఖ్య కార్యాలయంలో సభ్యులతో ముఖాముఖి నిర్వహించారు. వన్ స్టాప్ ఫెసిలిటీ మోడల్ ద్వారా గ్రామాల్లో జీవనోపాధి అవకాశాలు ఎలా మెరుగుపడ్డాయో మండల సమైక్య సభ్యులు ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ రాము, డీపీఎం శ్రీనివాస్, ఏపీఎం సురేంద్రబాబు, బీటీసీ సాయి మనోజ్, సీసీలు, బీడీఎస్‌పీలు, మెంటర్లు, వన్ స్టాప్ ఫెసిలిటీ అకౌంటెంట్లు, మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గణనాథుని ప్రసాదం.. రూ. 2.81 లక్షలు!

కీసర సర్కిల్‌లోనే అత్యధిక ధరకు బల్దేవ్ గణపతి లడ్డూ వేలం

లడ్డు దక్కించుకున్న బలిజ రఘుపతి రెడ్డి

వైభవంగా వినాయక నిమజ్జన ఉత్సవాలు

ప్రజావాయిస్, కీసర :

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో అత్యంత ప్రాధాన్యత సంతరించుకునే గణనాథుని లడ్డూ ప్రసాదం వేలం పాటలో కీసర సర్కిల్ కేంద్రం సరికొత్త రికార్డును నమోదు చేసింది. స్థానిక బల్దేవ్ వినాయక మండపం వద్ద సోమవారం నిర్వహించిన లడ్డూ వేలం పాట భక్తుల ఉత్సాహం, పోటీ నడుమ అత్యంత వైభవంగా సాగింది. ఈ వేలంలో వినాయకుడి దివ్య ప్రసాదాన్ని దక్కించుకునేందుకు పలువురు భక్తులు, ప్రముఖులు పోటీ పడగా, బలిజ రఘుపతి రెడ్డి రూ. 2,81,000 (రెండు లక్షల ఎనభై ఒక్క వేలు) భారీ ధరకు కైవసం చేసుకున్నారు.

కీసర సర్కిల్‌లోనే ఆల్ టైమ్ రికార్డ్:

కీసర సర్కిల్ పరిధిలోనే బల్దేవ్ గణపతి లడ్డూ ప్రసాదం ఈ స్థాయి రేటు పలకడం అత్యంత భారీ ధరగా నిలిచింది. స్వామివారి ప్రసాదాన్ని వేలంలో దక్కించుకోవడంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ బలిజ



రఘుపతి రెడ్డిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొజ్జ గణపయ్య అనుగ్రహంతోనే తనకు ఈ లడ్డూ ప్రసాదం దక్కిందని, స్వామివారి ఆశీస్సులతో సర్వజనులు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ లడ్డూని స్వీకరించడం తన పూర్వజన్మ సుకృతమని, తమ కుటుంబానికి ఆయురారోగ్యాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.



శోభా యాత్రతో ఘనంగా నిమజ్జనం:

వేలం పాట అనంతరం బల్దేవ్ వినాయకుడి శోభాయాత్రను అత్యంత కోలాహలంగా నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాలు, డప్పు వాయిద్యాలు, యువకుల నృత్యాల నడుమ వినాయక ప్రతిమను నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు, స్థానిక నేతలు , భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

కష్టకాలంలో ఐక్యత చాటిన లక్ష్మారావుగూడ గ్రామస్తులు

ఇటీవల మరణించిన కారోబార్ శివకుమార్ కుమార్తె పేరిట రూ.1.50 లక్షలు జమ

సుకన్య సమృద్ధి యోజన ద్వారా ఆర్థిక భద్రతకు శ్రీకారం

(ప్రజా వాయిస్ షాబాద్)

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి, తండ్రిని కోల్పోయిన 11 నెలల చిన్నారి భవిష్యత్తుకు గ్రామస్తులు భరోసా కల్పించారు. షాబాద్ మండలం లక్ష్మారావుగూడ గ్రామపంచాయతీ కారోబార్‌గా పనిచేసిన గంటల శివకుమార్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబం విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ శ్రీరంగపురం కుమార్ ఆధ్వర్యంలో గ్రామ యువకులు పెద్దలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు రూ. 1.50 లక్షలు సేకరించి చిన్నారి పేరిట పొదుపు శివకుమార్‌కు 11 నెలల చిన్నారి కుమార్తె ఉండటంతో ఆమె భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో గ్రామ యువకులు, పెద్దలు కలిసి రూ. 1,50,000 సేకరించారు. ఆ మొత్తాన్ని చిన్నారి పేరిట సుకన్య సమృద్ధి యోజన పథకం కింద జమ చేశారు చిన్నారి చదువు, భవిష్యత్ అవసరాలకు ఈ పొదుపు ఉపయోగపడేలా చర్యలు తీసుకున్నారు ఆపదలో అండగా నిలిచిన గ్రామస్తులు కుటుంబంలో విషాదం చోటుచేసుకున్న సమయంలో గ్రామస్తులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు తండ్రిని కోల్పోయిన చిన్నారికి భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే పొదుపు చేయడం మంచి ఆలోచనగా గ్రామస్తులు అభిప్రాయపడ్డారు మానవత్వానికి నిదర్శనం గ్రామంలో ఒక కుటుంబానికి ఆపద వచ్చినప్పుడు తామంతా ఒక్కటేననే భావనతో యువకులు పెద్దలు కలిసి సహాయం చేయడం గ్రామ ఐక్యతకు నిదర్శనమని పలువురు అన్నారు. చిన్నారి భవిష్యత్తు కోసం చేసిన ఈ ప్రయత్నం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, స్థానికులు పాల్గొని చిన్నారి కుటుంబానికి తమ మద్దతు తెలిపారు.



కలెక్టర్ కార్యాలయం ముందు పెన్షనర్ల ధర్నా

పెన్షన్ రూల్స్ వాలిడేషన్ చట్టం-2025 ను రద్దు చేయాలి
టాప్రా జిల్లా అధ్యక్షులు పరికిపండ్ల వేణు

ప్రజా వాయిస్ హన్మకొండ / సుబేదారి

పెన్షన్ రూల్స్ వాలిడేషన్ చట్టం 2025 ను రద్దు చేయాలని టాప్రా జిల్లా అధ్యక్షులు పరికిపండ్ల వేణు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ బ్యానర్ పై దేశవ్యాప్తంగా అన్ని జిల్లా మెజిస్ట్రేట్లు /డిస్ట్రిక్ట్ కలెక్టర్ కార్యాలయల ఎదుట ధర్నాకు ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోరాటం యొక్క ఉద్దేశ్యం పెన్షనర్ల హక్కులపై జరుగుతున్న దాడులను, ముఖ్యంగా పెన్షన్ రూల్స్



వాలిడేషన్ చట్టం-2025, వివక్షతతో కూడిన ఖూూ మరియు 8వ జూజ యొక్క ూ= లో పెన్షన్ రివిజన్ ను మినహాయించడాన్ని నిరసన తెలియజేయడం . మొదటి దశ నిరసన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్నాము, రెండవ దశలో డిసెంబర్ 12వ తేదీన న్యూఢిల్లీ లోని రాంలీలా మైదాన్ లో భారీ ర్యాలీ, మూడవ దశలో డిసెంబర్ 13వ తేదీన న్యూఢిల్లీలో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల సంయుక్త సదస్సు నిర్వహిస్తామన్నారు. ధర్నా అనంతరం 12



డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అధికారులకు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పెండ్యాల బ్రహ్మయ్య, వర్కింగ్ జనరల్ సెక్రెటరీ బేతి శంకర్ లింగం, ఆర్థిక కార్యదర్శి సిద్ది రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకరరావు, సంపత్ కుమార్, థామస్ రెడ్డి, ఇన్నారెడ్డి, పద్మ కుమారి, శకుంతలా దేవి, సుమతి, కనకయ్య, యూనిట్ల బాధ్యులు సుధీర్ రెడ్డి, దేవేంద్ర చారి, సుభాష్, యాదగిరి, మల్లేశం, కొమురయ్య, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు, నకిలీ ఫర్టిలైజర్, క్రిమి సంహారక మందులు అమ్మితే కఠిన చర్యలు

మండల వ్యవసాయ అధికారి, డాకేశ్వర్ గౌడ్

ప్రజా వాయిస్.. వీపనగండ్ల

వనపర్తి జిల్లా చిన్నంబాయి మండల కేంద్రంలోని వెలగొండ గ్రామంలో సీడు, ఫర్టిలైజర్ పెస్టిసైడ్ దుకాణా లను మంగళవారం తనిఖీ చేయడం జరిగింది మరియు అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. అని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ తెలిపారు.అందులో భాగంగా ప్రతి డీలర్ కి , సీడ్ యాక్ట్ 1966, ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్, ఇన్సెక్టిసైడ్ యాక్ట్ 1968 ప్రకారంగా సూచనలు చేయడం జరిగింది. అని ఆయన అన్నారు. దుకాణంలోని స్టాక్ రిజిస్టర్లు, బిల్ పుస్తకాలు, ఇన్వాయిసులు సరిగా చూసుకోవాలని అన్నారు. ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువ ధరకు విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులు రైతులకు విక్రయించరాదు. కాలం చెల్లిన పురుగు మందులు, నిషేధించిన పురుగుమందులు ఎట్టి పరిస్థితుల్లో అమ్మ రాదు. స్టాక్ బోర్డ్ మరియు ధరల పట్టిక తప్పనిసరిగా కొనుగోలుదారులకు కనబడే విధంగా ఉండాలని రైతులకు వారికి అమ్మిన విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందులకు సంబంధించిన బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని యూరియా మరియు డి ఏ పి మరియు ఇతర ఫెర్టిలైజర్లకు సంబంధించి ఎలాంటి లింక్ ప్రొడక్ట్స్ యివకుడదని చెప్పడం జరిగింది. ఆయన అన్నారు.పై విధంగా పెస్టిసైడ్ డీలర్లకు సూచనలు చేయడం జరిగింది. పై సూచనలు పాటించకపోతే సీడ్ యాక్ట్ 1966, ఫర్టిలైజర్ ఆర్డర్, ఇన్సక్టిసైడ్ యాక్ట్ 1968 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి తెలిపారు.



హన్మకొండ ఫూర్వ డి పి ఆర్ ఓ అయూబ్ ఖాన్ పై విచారణకు ఆదేశం

డిఆర్ఓ శ్రీనివాస్ ను విచారణ అధికారిగా నియమించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి

హన్మకొండలో సమాచార, ప్రజా సంబంధాల శాఖాధికారిగా పనిచేసి ప్రస్తుతం వరంగల్ నగరపాలక సంస్థలో ప్రజా సంబంధాల అధికారిగా పనిచేస్తున్న అయూబ్ ఖాన్ పై విచారణకు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. విచారణ అధికారిగా జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస్ ను కలెక్టర్ నియమించారు. 2026-2028 సంవత్సరానికి గానుజర్నలిస్ట్ ల అక్రిడిటేషన్ కార్డుల జారీలో డిపిఆర్ఓ అయూబ్ ఖాన్ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడని తెలుపుతూ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్ కి మంగళవారం లిఖితపూర్వ కంగా పిర్యాదు చేశారు. పది మందితో కూడిన అక్రిడిటేషన్ కమిటీ రెండు దఫాలుగా సమావేశమై ప్రతీ జర్నలిస్ట్ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించడమైనది. అర్హులైన జర్నలిస్ట్ ను గుర్తిస్తూ అర్హతలేని జర్నలిస్ట్ ను పెండింగ్ లో పెడుతూ తీర్మానం చేయడం జరిగింది. అయినప్పటికీ అక్రిడిటేషన్ కమిటీ సిఫారస్ ను పక్కన పెట్టడంతో పాటు,కలెక్టర్ ను తప్పుదోవపట్టించి డిపిఆర్ఓ ఇష్టానుసారంగా కార్డులు మంజూరి చేశారు. రాజకీయ పార్టీల నాయకుల వద్ద పనిచేసే వారికి, రియల్ టర్లకు,జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు కార్డులు జారీ చేశారు. డి పి ఆర్ ఓ అయూబ్ సమక్షంలో జరిగిన రెండు అక్రిడిటేషన్ కమిటీ సమావేశాల జాబితాను సభ్యులకు ఇవ్వట్లేదని తెలుపుతూ కలెక్టర్ కి పిర్యాదు చేయడం జరిగింది. పది మందితో కూడిన అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు గాడిపల్లి మధు, బీఆర్ లెనిన్, గడ్డం కేశవమూర్తి, మస్కపురి సుధాకర్, కంకణాల సంతోష్, బోల్ల అమర్, గోకారపు శ్యాం, వల్లాల జగన్, ఎన్. బుచ్చిరెడ్డి, నయీమ్ కలెక్టర్ కి పిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఈ విషయాలపై సానుకూలంగా స్పందించి వెంటనే డిఆర్ఓ శ్రీనివాసు ను విచారణ అధికారిగా నియమించారు. గత జాబితా నుంచి అనర్హులను తొలగించి, వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలని సభ్యులు కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.

పోలీస్ దెబ్బలు తాళలేక యువకుడు ఆత్మహత్య..?

చైన్ స్నాచింగ్ కేసు విచారణకు పిలిచిన యువకుడు ఉరి వేసుకుని మృతి..
పోలీసుల లాఠీ దెబ్బలకు అవమానానికి, మానసిక, వేదనకు గురై శేఖర్ మరణం..
ఐబీ గెస్ట్‌హౌస్ వద్ద మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన..
ఆందోళనకు దిగిన ఎమ్మెల్యే మాణిక్ రావు, బీఆర్ఎస్ నాయకుల మద్దతు..

ప్రజా వాయిస్ జహీరాబాద్:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కోహీర్ మండలం బిలాల్‌పూర్ గ్రామానికి చెందిన గొల్ల శేఖర్ అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. చైన్ స్నాచింగ్ కేసు విచారణ పేరుతో జహీరాబాద్ టౌన్ పోలీసులు తనను అదుపులోకి తీసుకుని లాఠీలతో కొట్టారని, ఆ అవమానం, మానసిక వేదనతోనే శేఖర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. జహీరాబాద్ పట్టణ సమీపంలో ఓ మహిళ నుంచి బంగారం చోరీకి సంబంధించిన చైన్ స్నాచింగ్ కేసు విచారణలో భాగంగా మూడు రోజుల క్రితం శేఖర్‌ను జహీరాబాద్ టౌన్ పోలీసులు తీసుకెళ్లారు. విచారణ సమయంలో పోలీసులు లాఠీలతో కొట్టారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అనంతరం తీవ్ర మనస్తాపానికి గురైన శేఖర్ మంగళవారం ఉదయం బిలాల్‌పూర్‌లోని తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. శేఖర్ మృతితో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహంతో జహీరాబాద్



పట్టణంలోని ఐబీ గెస్ట్‌హౌస్ ముందు రోడ్డుపై ఆందోళన చేపట్టారు. వారికి స్థానిక ఎమ్మెల్యే కే. మాణిక్ రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మద్దతుగా నిలిచారు. శేఖర్ మృతికి బాధ్యులైన జహీరాబాద్ టౌన్ ఎస్ఐతో పాటు సంబంధిత పోలీసులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభన:

మృతదేహంతో చేపట్టిన ఆందోళన కారణంగా జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీగా బలగాలను మోహరించారు. ఆందోళనలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావును పోలీసులు అదుపులోకి తీసుకుని రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం



మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. శేఖర్ మృతిపై సమగ్ర విచారణ జరిపి, తమ ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. ఘటనపై పోలీసుల అధికారిక వివరణ, పోస్టుమార్టం నివేదిక వెలువడాల్సి ఉంది.



నల్ల నరసింహులు శతజయంతి వేడుకలు అక్టోబర్ 2న విజయవంతం చేయండి

బహుజనులు అంత నల్ల నరసింహులు వేడుకలకు హాజరు కావాలి.
పసునూరి మధుసూదన్ మండల పద్మశాలి అధ్యక్షుడు వీవర్స్ అధ్యక్షులు

ప్రజా వాయిస్/కొడకండ్ల సెప్టెంబర్ 29

కోడకండ్ల మండలంలోని బహుజనులు, ప్రజలు అక్టోబర్ 2న నిర్వహించనున్న నల్లా నర్సింహులు 100వ జయంతి వేడుకలకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల పద్మశాలి అధ్యక్షులు, వీవర్స్ సొసైటీ అధ్యక్షులు పసునూరి మధుసూదన్ పిలుపునిచ్చారు.నల్లా నర్సింహులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలు, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు. భూమి, బట్ట, విముక్తి కోసం బహుజనుల హక్కుల సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన ఉద్యమ వీరుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి గ్రామ అధ్యక్షులు మసురం రవీందర్, కార్యదర్శి శ్రీనివాస్, నల్లా నర్సింహులు కుమార్తె అరుణ, ఉత్సవ కమిటీ సభ్యులు మాచర్ల సారయ్య, కృపాకర్, మాజీ సంఘం అధ్యక్షులు మోహన్, ఉపేందర్ తదితరులు పాల్గొననున్నారు.



ఆపదలో పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

అనారోగ్యబాధితులకు సీఎంఆర్ఎఫ్ భరోసా
మండల అధ్యక్షులు బానోత్ రూప్ సింగ్
సారయ్యకు60వేయ్యిల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ప్రజా వాయిస్ కొత్తగూడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బానోత్ రూప్ సింగ్ అన్నారు. అనారోగ్యానికి గురై వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ ఎఫ్) ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.జంగవానిగూడెం గ్రామానికి చెందిన ఎస్. సారయ్యకు వైద్య చికిత్స నిమిత్తం 60,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఆపదలో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ, వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు కృషి చేస్తోందని బానోత్ రూప్ సింగ్ తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర డైరెక్టర్ చల్లా నారాయణ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు వజ్జ సారయ్య, కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి ఇరుప రాజేశ్వర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చొప్పరి కుమారస్వామి, కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వజ్జ బాలరాజు, కాంగ్రెస్ ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి కిరణ్ కుమార్, కొత్తగూడ మాజీ సర్పంచ్‌లు మల్లెల రణధీర్, గుమ్మడి సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ రావోజీ, ముడిక సంతోష్, నాలి బాలకృష్ణ యాదవ్, కొట్టె విజయ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

దౌల్తాబాద్, సెప్టెంబర్ 29:

సిద్ధిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం ముత్యంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి సర్పంచ్ తొండంగి సునీత, చర్చి పాస్టర్ రాగి ప్రభు ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన పంచం బాలవ్వ సోమవారం అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ రూ.5 వేల సాయం అందించారు. చర్చి పాస్టర్ రాగి ప్రభు కూడా తన వంతుగా మరో రూ.5 వేల సాయం అందించారు. మొత్తం రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందించి అంత్యక్రియలకు కుటుంబానికి అండగా నిలిచారు.కులమతాలకు అతీతంగా ఆపదలో ఉన్న కుటుంబానికి సాయం చేయడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తొండంగి కరుణాకర్, మాజీ సర్పంచ్ బండి రాజు, జోడు స్వామి, తొండంగి పరశురాములు, చంద్రం, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

జనగామలో 36 మంది లబ్ధిదారులకు చెక్కుల అందజేత

19 మంది కల్యాణలక్ష్మి.. 17 మంది షాదీ ముబారక్ లబ్ధిదారులు

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

ప్రజా వాయిస్/జనగామ జిల్లా బ్యూరో

జనగామ జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ అతిథిగా హాజరయ్యారు. జనగామ పట్టణానికి చెందిన 19 మంది జనగామ రూరల్ ప్రాంతానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పథకాల ప్రయోజనం అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



బ్యూటిషన్ రంగం..మహిళలకు వరం

ఏఐ, డిజిటల్ యుగంలో ఉపాధి కోల్పోతున్న వారికి మంచి అవకాశాలు

మహిళల కోసం బ్యూటీ రంగ అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తా: ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

ప్రజా వాయిస్,కోదాడ:

ఏఐ, డిజిటల్ టెక్నాలజీ విస్తరణతో ఉపాధి అవకాశాల్లో మార్పులు వస్తున్న నేపథ్యంలో మహిళలు అధైర్యపడకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి సూచించారు. బ్యూటిషన్ రంగం నిరుద్యోగ మహిళలకు మంచి ఉపాధి అవకాశాలను కల్పించే రంగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కోదాడ పట్టణంలో షన్ను బ్యూటీ పార్లర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యూటీ సెమినార్‌కు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యూటిషన్ రంగంలో రాణిస్తున్న మహిళలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రెండు రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళలను సన్మానించారు. బ్యూటిషన్ రంగంలో మహిళలు మరింతగా రాణించేందుకు అవసరమైన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళల కోసం బ్యూటిషన్ రంగాన్ని మరింత అభివృద్ధి చేసేలా భవిష్యత్తులో ప్రత్యేక బడ్జెట్ కేటాయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సెమినార్‌ను నిర్వహించిన బ్యూటిషన్ షన్నును ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో హరి, రమా, రామ్‌చరణ్, మేకప్ ఆర్టనైజేషన్ షన్ను, మేకప్ సపోర్టింగ్ టీం సభ్యులు కళ్యాణి, రమ్యశ్రీ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక ప్రణాళికతో విద్యాబోధన చేయాలి

ప్రచావ్ వాయిస్ దౌల్తాబాద్, సెప్టెంబర్ 29:

విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికతో విద్యాబోధన చేయాలని మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు సూచించారు. సోమవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రెమిడియల్ బోధన ద్వారా విద్యార్థుల్లో వెనుకబడిన అంశాలను గుర్తించి, వాటిపై అవగాహన కల్పించాలని సూచించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నూతన సమాచారాన్ని తెలుసుకుంటూ తమ పరిజ్ఞానాన్ని అప్‌డేట్ చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన సాగిస్తూ, మెరుగైన విద్యా ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు షేక్ పాషా, రిసోర్స్ పర్సన్లు నవీన్ కుమార్, జంపన్న, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్‌పీ నగేష్ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన సర్పంచ్ మీసాల పార్వతమ్మ

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి

ప్రజా వాయిస్.. వీపనగండ్ల

వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలో మంగళవారం నాడు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ మీసాల పర్వతమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ముంతా వెంకటేష్ 60 వేల రూపాయలు, మీసాల జయమ్మ 42000, ఉజ్జూరు వరలక్ష్మి 25000, బోయ లక్ష్మయ్య 20000, ఆవుల శివుడు 17500, కృష్ణయ్య 8000, మొత్తం ఏడుగురుకి కలిపి 2 లక్షల ఒక వెయ్యి రూపాయలు లబ్ధిదారులకు చెక్కులను ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాల పీరు,వార్డు మెంబర్లు, పెబ్బేటి మహేష్, తప్పెట శ్యామలమ్మ, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గోదాల బీరయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, టీచర్ వెంక రెడ్డి, మునిగుండ గోపి, కావలి మహేష్, సంఘన మౌని వెంకటయ్య, భరత్ రెడ్డి, మధు గాని శివ, పెద్ద రాముడు, మీసాల నాగయ్య, నీల స్వామి, తదితరులు పాల్గొన్నారు.



ఖో-ఖో లో శామీర్‌పేట్ జోన్ జయకేతనం

70వ మేడ్చల్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్

మూడు విభాగాల్లో ప్రథమ స్థానం.. ఒక విభాగంలో ద్వితీయ స్థానం

మేడ్చల్ జిల్లా, శామీర్ పేట్ / ప్రజా వాయిస్ :

మేడ్చల్ జిల్లా స్థాయి 70వ ఎస్‌జీఎఫ్ ఖో-ఖో క్రీడా పోటీల్లో శామీర్‌పేట్ జోన్ క్రీడాకారులు సత్తా చాటారు. అద్భుతమైన ఆటతీరుతో ప్రత్యర్థి జట్లపై ఆధిపత్యం ప్రదర్శించిన శామీర్‌పేట్ జోన్ మూడు విభాగాల్లో ప్రథమ స్థానాలు, ఒక విభాగంలో ద్వితీయ స్థానాన్ని సాధించి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. దీంతో శామీర్‌పేట్ జోన్‌లో క్రీడా ప్రతిభకు మరోసారి గుర్తింపు లభించింది. అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్‌గడి మలక్‌పేట్‌లోని సీఎంఆర్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఖో-ఖో పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ పోటీలను అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ..... విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆమె వివరించారు. జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..... విద్యార్థులు క్రీడల్లో మరింతగా రాణించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఎదిగేలా సహకరిస్తానని పేర్కొన్నారు.



శామీర్‌పేట్‌కు మూడు ప్రథమ స్థానాలు

అండర్-17 బాలుర విభాగంలో శామీర్‌పేట్ జోన్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, ఘట్‌కేసర్ జోన్ ద్వితీయ స్థానంలో నిలిచింది.అండర్-17 బాలికల విభాగంలో శామీర్‌పేట్ జోన్ ప్రథమ స్థానం సాధించగా, కుత్బుల్లాపూర్ జోన్ ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది.అండర్-14 బాలుర విభాగంలో కూడా శామీర్‌పేట్ జోన్ విజేతగా నిలిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. కుత్బుల్లాపూర్ జోన్ ద్వితీయ స్థానంలో నిలిచింది.అండర్-14 బాలికల విభాగంలో కుత్బుల్లాపూర్ జోన్ ప్రథమ స్థానంలో నిలవగా, శామీర్‌పేట్ జోన్ ద్వితీయ స్థానాన్ని సాధించింది. దీంతో మొత్తం నాలుగు విభాగాల్లో మూడు ప్రథమ స్థానాలు, ఒక ద్వితీయ స్థానంతో శామీర్‌పేట్ జోన్ ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. అనంతరం శామీర్‌పేట్ జోనల్ సెక్రెటరీ గుర్రం సత్తిరెడ్డి మాట్లాడుతూ.... గత రెండు దశాబ్దాలుగా ఖో-ఖో క్రీడలో శామీర్‌పేట్ జోన్ అగ్రస్థానంలో కొనసాగుతోందని తెలిపారు. ఈ ప్రాంతం నుంచి తీర్చిదిద్దుకున్న పలువురు క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. తాజా విజయంతో శామీర్‌పేట్ జోన్ క్రీడా ప్రతిభ మరోసారి నిరూపితమైందన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట్ ఎంఈఓ కమలాకర్, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, సీఎంఆర్ పాఠశాలల డైరెక్టర్ స్నితిజ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ అరుణ జ్యోతి, వివిధ జోన్ల కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కౌన్సిలర్ల చొరవతో ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి వైకుంఠధామం

- **ఆరేళ్ల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం.. రెండు ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయింపు**
- **సర్వే నంబర్ 297లో వైకుంఠధామం, కబ్రస్థాన్‌కు చెరో ఎకరం**
- **కౌన్సిలర్ల విజ్ఞప్తిపై స్పందించిన మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి**
- **కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి**
- **వైకుంఠధామం, కబ్రస్థాన్ ఏర్పాటుపై కాలనీవాసుల హర్షం**

ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :

మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణంతో పునరావాసం పొందిన ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ప్రజల చిరకాల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. వైకుంఠధామం, కబ్రస్థాన్ కోసం స్థలం లేక ఇబ్బందులు పడుతున్న కాలనీవాసుల సమస్యను గుర్తించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కారానికి కృషి చేశారు. కాలనీ కౌన్సిలర్లు ఉపేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రమేష్, నర్సింహారెడ్డిలు సమస్యను మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వందలాది నిర్వాసిత కుటుంబాలకు వైకుంఠధామం, కబ్రస్థాన్ అవసరమని వివరించడంతో నర్సారెడ్డి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరారు. దీంతో అధికారులు స్పందించి సర్వే నంబర్ 297లో మొత్తం రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ 28/09/2026న ప్రొసీడింగ్స్ జారీ చేశారు. ఇందులో ఒక ఎకరం వైకుంఠధామానికి, మరో ఎకరం కబ్రస్థాన్‌కు కేటాయించారు. దీంతో ఎన్నో రోజులుగా స్థలం కోసం ఎదురుచూస్తున్న ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ప్రజల సమస్యకు పరిష్కారం లభించినట్లయింది. వైకుంఠధామం, కబ్రస్థాన్ కోసం స్థలం కేటాయించడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్‌కు, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్న కౌన్సిలర్లను అభినందించారు. నిర్వాసిత కుటుంబాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కోసం కౌన్సిలర్లు ఇదే విధంగా కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉపేందర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రమేష్, నర్సింహారెడ్డితో పాటు ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ప్రజలు పాల్గొన్నారు



జర్నలిస్టుల సమస్యలపై అక్టోబర్ 2 న జర్నలిస్టుల దేశవ్యాప్త ధర్నా విజయవంతం చేయాలి

జర్నలిస్టుల హక్కులు సంక్షేమం రక్షణకు ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి

డివిజన్ పరిధిలోని అన్ని మండలాల జర్నలిస్టులు విధిగా పాల్గొని నిరసనలు తెలపాలి

టీయూడబ్ల్యూజే ఐజేయు దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గాదే గిరిధర్ రావు

ప్రజా వాయిస్ కొండమల్లేపల్లి మండలం సెప్టెంబర్ 29

దేవరకొండ డివిజన్లో అన్ని మండలాల జర్నలిస్టులు స్వచ్ఛందంగా పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై అక్టోబర్ 2న దేశవ్యాప్త జర్నలిస్టుల ధర్నా విజయవంతం చేయాలని ర్యాలీలు నిర్వహించి అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించాలి.జర్నలిస్టుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని జర్నలిస్టుల ధర్నా, నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని టీ యు డబ్ల్యూ జే-ఐ జే యూ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గాదె గిరిధర్ రావు పిలుపునిచ్చారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, రక్షణకు ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.జర్నలిస్టుల సమస్యలపై దేశవ్యాప్తంగా చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమంలో దేవరకొండ డివిజన్‌లోని ప్రతి జర్నలిస్టు భాగస్వాములు కావాలని కోరారు. డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో మండలాల వారీగా ర్యాలీలు నిర్వహించి, అనంతరం అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించాలని సూచించారు.జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ఐక్యంగా, శాంతియుతంగా నిర్వహించాలని ఆయన కోరారు. ప్రతి మండలంలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు.అక్టోబర్ 2న జరిగే నిరసన కార్యక్రమం ద్వారా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు సంఘటితంగా పోరాడాల్సిన అవసరాన్ని తెలియజేయాలని గాదె గిరిధర్ రావు అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్క జర్నలిస్టు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రకటన విడుదల చేసిన వారిలో అధ్యక్షులు గాదె గిరిధర్ రావు, ఉపాధ్యక్షులు ఖాజా మోహినొద్దీన్, చిర్ర వెంకట్ రెడ్డి, కార్యదర్శి మడ్ల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి బూడిద శ్రీనివాస్ యాదవ్, సహాయ కార్యదర్శులు గణపురం శంకర్, షేక్ ఇలియాస్ బాబా, సహదేవుడు, కార్యవర్గ సభ్యులు అచ్యుత్ కుమార్, సయ్యద్ పాషా, శంకర్ గౌడ్, ప్రవీణ్ శర్మ, చణగాని శ్రీనివాస్, అంకురి వెంకటయ్య తదితరులు ఉన్నారు.



సంక్షేమ హాస్టల్లో పారిశుద్ధ్యం సున్నా..!

అధికారుల నిర్లక్ష్యం వీడాలి.. విద్యార్థుల సమస్యలు తీర్చాలి

నాణ్యమైన భోజనం అందించాలని హాస్టల్ ని సిపిఐ,ఏ.ఐ.వై.ఎఫ్ సందర్శన

వార్డెన్ నిర్లక్ష్యంపై హాస్టల్ గేట్ ముందు నాయకులతో విద్యార్థుల నిరసన



ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్‌ను సిపిఐ, ఏఐవైఎఫ్ నాయకులు మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లోని వసతులను పరిశీలించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.?హాస్టల్లో ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం తీవ్రంగా లోపించిందని, మరుగుదొడ్లు పూర్తిగా చెడిపోయి దుర్గంధం వెదజల్లుతున్నాయని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు మూడు నెలలుగా మరుగుదొడ్లను క్లీన్ చేయడం లేదని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని ఆరోపించారు. ఈ సమస్యలపై వార్డెన్‌కు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని విద్యార్థులు నాయకుల ఎదుట వాపోయారు.అనంతరం విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హాస్టల్ ముందు నాయకులు, విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల పేద విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని, వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టి, నాణ్యమైన ఆహారం అందించాలని, లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.?ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, కె. శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య, పందుల యాదగిరి, ఏ.ఐ.వై.ఎఫ్ మండల కార్యదర్శి కొండూరి రవితేజ, సింగపంగ రమేష్, అయితరాజు కిరణ్ మరియు హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల హామీలు నీటి మూటలేనా?

ప్రజా వాయిస్' ఫిర్యాదు బేఖాతరు..

నిప్పులు చెరుగుతున్న ప్రజలు

13 రోజులు గడిచినా స్పందించని ఎక్సైజ్ శాఖ!

బెల్టు షాపుల మాఫియాకు వత్తాసు పలుకుతున్నారా?



ప్రజా వాయిస్

www.prajavoice.in | Date: 19 Sep, 2026 | Page: 3

ప్రాణాలు తీసే బెల్టు షాపులు బంద్ కావాల్సిందే.!

- లేదంటే ప్రజా వాయిస్ పోరు తప్పదు
- 60 వేల జనాభా.. 25కు పైగా బెల్టు షాపులు
- ఆస్పత్రి లేకున్నా.. ఊరూవాడా అక్రమ మద్యం అమ్మకాలు
- గుడుంబా దందాపైనా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు వినతి
- ప్రజా వాయిస్ ఫిర్యాదుపై ప్రత్యేక నిఘా
- దాడులు చేస్తామన్న ఎక్సైజ్ అధికారి

ప్రజా వాయిస్,మంచిర్యాల (క్రైమ్ బ్యూరో):ఇబ్రహీంపట్నం అదరుగూడ నిలవాపూర్ ప్రాంతంలో అక్రమ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. సుమారు 60 వేల జనాభా ఉన్న ప్రాంతంలో 25కు పైగా బెల్టు షాపులు కొనసాగుతున్నాయని, వీటికి తోడు గుడుంబా విక్రయాలు కూడా విచ్చలవిడిగా జరుగుతున్నాయని 'ప్రజా వాయిస్' ప్రతినిధులు ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల ఆరోగ్యానికి అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోయినా.. మద్యం విక్రయ కేంద్రాలు మాత్రం విచ్చలవిడిగా వెలుస్తుండటంపై పలు ఆందోళన వ్యక్తం చేశారు. బెల్టు షాపులు, గుడుంబా విక్రయాల వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పడటంతో పాటు యువతపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ మేరకు 'ప్రజా వాయిస్' మంచిర్యాల జిల్లా బ్యూరో శ్రీకాంత్ యాదవ్, క్రైమ్ బ్యూరో రాకేష్ పటేల్ జిల్లా ఎక్సైజ్ అధికారి బి.చాణక్యను కలిసి వినతిపత్రం అందజేశారు. అక్రమ మద్యం విక్రయాలు, గుడుంబా తయారీ, విక్రయాలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రత్యేక నిఘా పెడతాం:

ప్రజా వాయిస్ ప్రతినిధులు లేవనెత్తిన అంశంపై జిల్లా ఎక్సైజ్ అధికారి బి.చాణక్య స్పందించారు. సంబంధిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అక్రమంగా బెల్టు షాపులు నిర్వహించడం, గుడుంబా తయారీ, విక్రయాలు చేస్తున్నట్లు గుర్తిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

www.prajavoice.in | 19 Sep, 2026 | Page: 3 | Clip ID: C-700303
For more details, visit www.prajavoice.in

ఎత్తున పోరాటాలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

రైతన్న తర్వాత నేతన్నదే కీలక పాత్ర

- **మనిషి మనుగడలో కూడు, గూడు, గుడ్డకు ప్రాధాన్యత**
- **చేనేత కార్మికుల శ్రమకు సమాజంలో ప్రత్యేక స్థానం**
- **నిరుద్యోగ యువతకు పవర్‌లూమ్‌లతో ఉపాధి కల్పించాలి**
- **మగ్గాన్ని వదలకుండా చేనేత రంగాన్ని కాపాడుకోవాలి**
- **సిద్దిపేట జిల్లా చేనేత, జౌళి శాఖ అభివృద్ధి అధికారి బి. శాంతమ్మ**



ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :

మనిషి మనుగడకు కూడు, గూడు, గుడ్డ ఎంతో అవసరమని, రైతన్న తర్వాత నేతన్నకు సమాజంలో ఎంతో ప్రాముఖ్యత ఉందని సిద్దిపేట జిల్లా చేనేత, జౌళి శాఖ అభివృద్ధి అధికారి బి. శాంతమ్మ అన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చేనేత పారిశ్రామిక సహకార సంఘం సర్వసభ్య సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బి. శాంతమ్మ మాట్లాడుతూ... చేనేత రంగానికి, పద్మశాలి కార్మికులకు చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. దేవతలకు వస్త్రాలు అందించిన చరిత్ర పద్మశాలీలకు ఉందని పేర్కొన్నారు. సిరిసిల్ల పద్మశాలి కార్మికులు నేసిన చేనేత పట్టు వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని కొనియాడారు. సమాజంలో ప్రతి మనిషి మానాన్ని కాపాడుతున్న చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ప్రముఖ హైకోర్టు న్యాయవాది తలకొక్కుల రాజు అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చేనేత కార్మికుల అభ్యున్నతిని ఆకాంక్షిస్తూ బిడ్డా.. మగ్గాన్ని వదలకు.. మగ్గమే నీ ఆయుధం.. మగ్గమే నీ భవిష్యత్తు అని ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. చేనేత మగ్గాలపై తయారయ్యే వస్త్రాలతో పోటీ పడేలా తక్కువ వ్యయంతో ఉత్పత్తి సాధించేందుకు పవర్‌లూమ్‌లను ప్రోత్సహించాలని తలకొక్కుల రాజు పేర్కొన్నారు. బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు అందించి పద్మశాలి నిరుద్యోగ యువతకు పవర్‌లూమ్‌లు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహారాష్ట్రలోని సోలాపూర్‌లో ఇంటింటికీ పవర్‌లూమ్‌లు ఉన్న విధంగా పద్మశాలి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. చేనేత కార్మికుల జీవనోపాధి, యువతకు ఉపాధి అవకాశాలు, చేనేత రంగం అభివృద్ధికి అవసరమైన చర్యలపై సమావేశంలో చర్చించారు. మగ్గం ఆధారంగా జీవిస్తున్న కుటుంబాలకు మరింత ప్రోత్సాహం అందించడంతో పాటు చేనేత రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు స్వర్గం రాజేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు బొల్లి బత్తుల దేవదాస్, ఉపాధ్యక్షులు వల్లం దాస్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎలగందుల రామచంద్రం, కోశాధికారి వడ్లకొండ ప్రసాద్, డైరెక్టర్లు గాడిపల్లి విజయ్, చెప్యాల మల్లేశం, మహిళా డైరెక్టర్లు అమృతమ్మ, భాగ్యలక్ష్మి, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు దేవులపల్లి రాజారామ్, మార్కండేయ గుడి అధ్యక్షులు గడ్డమీది ఆంజనేయులు, కుల పెద్దలు ఆడెపు బాలచంద్రం, బింగి పురుషోత్తం, స్వర్గం చంద్రం, చిలువేరు జనార్దన్, ఏడెల్లి రామచంద్రం, ఆంజనేయులు, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లంరాజు, సంయుక్త కార్యదర్శి పాషికంటి శ్రీనివాస్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు తలకుల ప్రేమ్‌కుమార్, సిద్దిపేట జిల్లా యువజన సంఘం అధ్యక్షులు గాడిపల్లి అనూప్, పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, పాండరీ, విట్టల్, తలకొక్కుల రాజేశం, దేవసాని పోశెట్టి, నల్ల శివకుమార్, స్వర్గం రాములు, గాడిపల్లి వెంకటేశం, యువజన ఉపాధ్యక్షులు నరసింహులు, రాచకొండ మహేష్, నాగరాజు, రామచంద్రం, లక్ష్మణ్, చంద్రం, శ్రీనివాస్, భరత్‌తో పాటు పద్మశాలి కుల పెద్దలు, చేనేత కార్మికులు, పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో ఘనంగా స్టూడెంట్..లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం

నేటి తల్లిదండ్రుల ఆనందం.. రేపటి పిల్లల విజయానికి ప్రతీక

కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం బ్రాంచ్ ఏజీఎం రాంకీ

ప్రజా వాయిస్ పాల్వంచ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం పరిధిలోని నెహ్రూనగర్ కాలనీలో ఉన్న నారాయణ స్కూల్లో మంగళవారం నాడు ఈకిడ్జ్ విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకమైన స్టూడెంట్-లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ఖమ్మం ఏజీఎం రాంకీ ఆధ్వర్యంలో ఘనంగా విద్యార్థులకు ఉత్సాహంగా, అంగరంగ వైభవంగా, పండుగ వాతావరణం కలిగే విధంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు పాఠశాల ప్రవేశ ద్వారం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అందమైన బెలూన్ ఆర్చ్ ద్వారా రంగురంగుల, ఆహ్లాదకరమై అనంతరం పిపి-1, పిపి-2 విద్యార్థుల కోసం ప్రత్యేక గదులను ఏర్పాటు చేసి, ప్రతి గదిని విద్యార్థుల అభ్యసన పురోగతి, ప్రతిభను ప్రతిబింబించే విధంగా ఆకర్షణీయంగా అలంకరించారు.ఈ సందర్భంగా ఖమ్మం బ్రాంచ్ ఏజీఎం రాంకీ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి, చిన్నారుల అభ్యసనాన్ని మరింత అర్థవంతంగా మార్చడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. నేటి తల్లిదండ్రుల ఆనందం.. రేపటి పిల్లల విజయానికి ప్రతీక" అని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు మాట్లాడుతూ,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను చిన్ననాటి నుంచే తల్లిదండ్రులకు ప్రత్యక్షంగా పరిచయం చేయాలనే ఉద్దేశంతో నారాయణ యాజమాన్యం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతి కుమార్, ఈకిడ్జ్ కోఆర్డినేటర్ నీలిమ, వైస్ ప్రిన్సిపాల్ పద్మ, అనూష, కావ్య, అఖిల, ఆమని, పీఈటీ వినయ్, ఏవో వీర, లైఫ్ స్కిల్ ట్రైనర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.







పోషణ మాసం - బాలల పరిరక్షణ & హక్కులపై అవగాహన కార్యక్రమం

ప్రజా వాయిస్ / చిగురుమామిడి :

నీతారాంపూర్ గ్రామం అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి అధ్యక్షత సర్పంచ్ శ్రీమతి గోగూరి లక్ష్మీ మురహరి రెడ్డి ఈ కార్యక్రమంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది తల్లులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు పొందే ఆహారంపై అవగాహన కల్పించడం జరిగింది పిల్లలలో లోప పోషణ గురించి అవగాహన కల్పించడం జరిగింది. తల్లులలో పోషకాహారం పై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇస్రోత్ సుల్తానా అంగన్వాడీ టీచర్ వరలక్ష్మి సరోజన వార్డ్ మెంబర్ స్వప్న అలాగే గర్భవతులు బాలింతలు పిల్లలు అంగన్వాడీ టీచర్స్. పాల్గొగొన్నారు



తొర్రూరు డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేత

ప్రజా వాయిస్/ఆత్మకూరు (ఎం):

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లోని రహీం ఖాన్ పేట స్టేజి వద్ద , బీబీ నగర్ ఎయిమ్స్ హాస్పిటల్ వద్ద బస్సులు ఆపాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆత్మకూర్ మండల సమితి ఆధ్వర్యంలో తొర్రూర్ డిపో మేనేజర్ వినతిపత్రం అందజేశారు. మేనేజర్ సానుకూలంగా స్పందించి రహీంఖాన్ పేట స్టేజి వద్ద, బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్ వద్ద తొర్రూరు డిపోకు సంబంధించిన బస్సులను ఆపడానికి ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ కి ఆత్మకూర్ మండల పార్టీ నాయకులు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాషికంటి లక్ష్మీ నరసయ్య , సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్ , మండల సహాయ కార్యదర్శి ఎండి నయీమ్, కార్యవర్గ సభ్యులు యాస బుచ్చిరెడ్డి, మారుపాక అంజయ్య, ఆత్మకూరు పట్టణ కార్యదర్శి మజ్జిగ నరసయ్య, ఇంజమూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు మండలంలో కే.వెంకటాపురంలో ఎండిపోయిన పంటలు

రైతుల గోడు విన్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

సాగర్ ఆయకట్టు రైతులకు నీళ్లివ్వకుండా పానగల్-బ్రాహ్మణ వెల్లంలకు నీటి తరలింపుపై భగత్ ఫైర్

కళ్లముందే ఎండుతున్న పంటలు

తక్షణమే సాగర్ ఆయకట్టుకు నీళ్లు విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్

ప్రజా వాయిస్ : గుర్రంపోడు మండలం,



సాగర్ ఆయకట్టు రైతులకు అన్యాయం చేస్తూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం కె.వెంకటాపురం గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. నీరందక ఎండిపోయిన పంట పొలాలను స్థానిక రైతులతో కలిసి ఆయపరిశీలించారు.ఈ సందర్భంగా నోముల భగత్ మాట్లాడుతూ.. సాగర్ రైతాంగాన్ని విస్మరించి, పానగల్ బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి నీటిని తరలించడం సిగ్గుచేటని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకం వల్లే ఈరోజు పంటలు ఎండిపోయి రైతులు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఎండిపోయిన పంటలను ప్రభుత్వం పరిశీలించి, నష్టపోయిన రైతులకు ఎకరాకు నష్టపరిహారం చెల్లించాలని, అలాగే సాగర్ ఆయకట్టుకు తగిన నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు నాగులవంచ తిరుపతిరావు, మాజీ వైస్ ఎంపీపీ వజ్జ ధనుంజయ, సర్పంచులు, ఉప సర్పంచ్ లు, స్థానిక నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





జనాభా దామాషా ప్రకారం మా వాటా మాకు దక్కాల్సిందే

ముదిగొండ వెంకటేశ్వర్లు

ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు

ప్రజా వాయిస్ : హాలియా :29.09.2026

ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం) రాష్ట్ర అధ్యక్షుడు లిజిల్లా వెంకటేష్ మాదిగ ఆదేశానుసారంలి మంగళవారం నాడు హాలియా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా లిఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు హాజరైలి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా 11 శాతం కలిగిన మాదిగలకు రాజకీయంగా జరగబోయే కాంగ్రెస్ పార్టీ మంత్రి వర్గ విస్తరణలో మాదిగ వర్గానికి మంత్రి పదవి ఇచ్చి డిప్యూటీ సీఎం పదవితో పాటు ఒక ఎమ్మెల్సీ ఇవ్వాలని అలాగే నామినేటెడ్ పదవులలో కార్పోరేషన్ పదవులు ఇవ్వాలని , రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు వెంటనే బడ్జెట్ ప్రకటించాలని , ఎస్సీ ఎస్టీ కాంట్రాక్టర్లకు రిజర్వేషన్ విధానం అమలు చేయాలని, అలాగే చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తప్పవని గుర్తు చేశారు.లిఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సాగర్ నియోజకవర్గ నాయకులు ఆదిమళ్ళ సత్య నారాయణ , విద్యార్థి నాయకులు సిద్ధు , అక్షిత్ , నితిన్ , తులసి రామ్ , హేమంత్ , సాయి చరణ్ , సందీప్ , సాయి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు విద్యార్థిని భవ్యరాణి ఎంపిక

అభినందించి శుభాకాంక్షలు తెలిపిన

స్థానిక సర్పంచ్,ప్రధానోపాధ్యాయురాలు

ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సింగం భవ్యరాణి రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి అండర్-14 హాకీ విభాగంలో భవ్యరాణి అత్యుత్తమ క్రీడా పటిమను కనబరిచి రాష్ట్ర స్థాయి స్థానాన్ని ఖరారు చేసుకుంది.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన భవ్యరాణిని స్థానిక గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెగట్ట రమాదేవి, ఏ.ఏ.పి.సి ఛైర్మన్ బి. మంగ, వ్యాయామ ఉపాధ్యాయురాలు కళావతితో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించి, హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించి పాఠశాలకు, మండల స్థాయికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.



పోయిన ఫోన్లు తిరిగి చేతికి... బాధితుల్లో ఆనందం....

ఎస్పై శ్రీనివాస్ గౌడ్ చేతులమీదుగా మొబైల్ ఫోన్లు అందజేత.....

ప్రజా వాయిస్, పాపన్నపేట

మెదక్ జిల్లా పాపన్నపేట పోలీసులు పోగొట్టుకున్న సెల్ఫోన్ల రికవరీలో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు పాపన్నపేట ఎస్పై శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 6001 ఫోన్లు గుర్తించి 589 ఫోన్లు (98 శాతం) రికవరీ చేసి బాధితులకు అందజేశారు. మంగళవారం మరో 12 ఫోన్ లో నువ్వు స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. వీటి విలువ2.04 లక్షలు. పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేశారు.



పోషణ మాసం - బాలల పరిరక్షణ & హక్కులపై అవగాహన కార్యక్రమం

ప్రజా వాయిస్ దుబ్బాక/తొగుట

లింగంపేట సర్పంచ్ గొడుగు జయమ్మ నర్సింలు గారి అధ్యక్షతన పోషణ మాసం సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం మరియు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అంగడి సూపర్వైజర్ శ్రీలేఖ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పోషక విలువైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని తల్లిదండ్రులకు తెలియపరిచారు.అదేవిధంగా గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి, విద్యార్థులకు బాలల హక్కులు, బాలల పరిరక్షణ చట్టాలు మరియు పిల్లల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ భారత మరియు గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలి

మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్

ఇందిరమ్మ ఇల్లు రివ్యూ సమావేశం

జిన్నారం ప్రజావాయిస్

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేసి, నిర్మాణం చేపట్టుకునేలా అవసరమైన నిధులు మంజూరు చేయించాలని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ అధికారులను ఆదేశించారు. గుమ్మడిదల మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ దశరథ ఆధ్వర్యంలో చైర్మన్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇళ్ల పథకంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్-1, ఎల్-2కు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలను పరిశీలించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించేలా ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఏఈ అనూషతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





పటాన్చెరులో ఘనంగా ప్రారంభమైన ఎస్ జి ఎఫ్ మండల స్థాయి పోటీలు..

ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

క్రీడలు, క్రీడాకారులకు సంపూర్ణ సహకారం

పటాన్ చెరువు ప్రజావాయిస్

విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా సహకారం అందిస్తే భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాలు లభిస్తాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పటాన్చెరువు మండల స్థాయి క్రీడోత్సవాలను.. ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విద్యార్థులకు క్రీడల పై ఆసక్తి పెంపొందించేలా నిరంతరం ఉచిత శిక్షణ, క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో జాతీయస్థాయి పోటీలకు సైతం అతిథ్యం అందించబోతున్నట్లు తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న క్రీడోత్సవాలకు సంపూర్ణ సహకారం అందిస్తూ అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, కుమార్ గౌడ్, శివారెడ్డి, వెంకటేష్, అశోక్, శంకర్, రాజు, రాజన్ సింగ్, వివిధ పాఠశాల క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం పీహెచ్‌సీలో జిల్లా సీఈఓ శోభారాణి ఆకస్మిక తనిఖీ

గర్భిణులు, బాలింతలు, టిబీ చికిత్స వివరాలపై ఆరాలి

సఫాయి కార్మికులకు ఆరోగ్య పరీక్షలు.. ఆరోగ్య కిట్లు అందజేత

ప్రజా వాయిస్ / బొమ్మలరామారం

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా సీఈఓ శోభారాణి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు అందుతున్న సేవల వివరాలను ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.మెడికల్ ఆఫీసర్ సుమలత సెలవులో ఉండటంతో ఆరోగ్య సిబ్బందితో మాట్లాడిన జిల్లా సీఈఓ రోజువారీ ఓపీ వివరాలు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న వైద్య సేవలు, ఆయుష్మాన్ భారత్ నమోదు, 'టిబీ ముక్త్ భారత్' కార్యక్రమం నమోదు, టిబీ రోగులకు అందిస్తున్న చికిత్స తదితర వివరాలపై ఆరా తీశారు.అనంతరం 'స్వచ్ఛతా హి సేవా–సఫాయి మిత్ర సురక్షా ఏవం సమ్మాన్ శిబిర్' కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ సఫాయి కార్మికులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.గ్రామపంచాయతీ సర్పంచ్ కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సఫాయి కార్మికులకు సమగ్ర ఆరోగ్య కిట్లను అందజేసి, శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్యామల, పంచాయతీ కార్యదర్శి హనుమాన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



బీసీ హక్కుల కోసం మరో ఉద్యమం

ప్రజా వాయిస్, దుబ్బాక,

దుబ్బాక నియోజకవర్గం బీసీ హక్కుల సాధన కోసం మరో ఉద్యమాన్ని చేపట్టాల్సిన అవసరం ఉందని బీసీ సంఘం నాయకులు తెలిపారు మంగళవారం దుబ్బాక మండల కేంద్రంలోని అన్ని రాజకీయ పార్టీ బీసీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అక్టోబర్ 9 వ తారీఖు నాడు దుబ్బాక నియోజకవర్గం లో బీసీల హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని చేపడుతున్నామని బీసీ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు నాయకులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కూరపాటి బంగారయ్య. రాగుల సిద్ధిరాములు గౌడ్ మచ్చ శ్రీనివాస్ గుండబోయిన వెంకటేశ్వర్లు బోయ శ్రీనివాస్ శ్రీరామ్ నరేందర్ ఐరన్ సాయి తేజ గౌడ్ ఆకుల దేవేందర్ శ్రీకాంత్ యాదవ్ నక్క బాల వెంకన్న పటేల్ గోనె మధ్నయ లక్ష్మణ్ శివరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు



పాలమూరు పల్లె పాటలు సంస్కృతి సంప్రదాయాలకు నిలయం

పల్లె పాటల మొదటి ఎపిసోడ్‌ను ఆవిష్కరించిన వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి

మీసాల రామన్న, వారి టీమ్ ను అభినందించిన వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి

ప్రజా వాయిస్.. వనపర్తి

పాలమూరు పల్లె పాటల పరిమళం జాతీయస్థాయిలో రాణించి, మన జానపద కళలకు మంచి గుర్తింపురావాలని, వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి అన్నారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలో సునీత రెడ్డి నీ మీసాల రామన్న మర్యాదపూర్వకంగా కలిసి, "పాలమూరు జానపదం ఆడుదాం పాడుదాం" మొదటి ఎపిసోడ్ పల్లె పాటలను, వారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ... పాలమూరు జానపదాల పాటలను ఆవిష్కరణ చేయడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. మన పల్లె జీవన విధానం, మన సంస్కృతి, సంప్రదాయాలు, మన జానపద కళలను ప్రజలకు చేరువ చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ముఖ్యంగా తెలంగాణ పల్లెల్లో తరతరాలుగా వస్తున్న జానపద పాటలు మన సంస్కృతికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది అని, పాలమూరు జానపదం ఆడుదాం పాడుదాం, కార్యక్రమం ద్వారా మన ప్రాంతంలోని జానపద కళాకారులను ప్రోత్సహిస్తూ, వారి కలలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం, యువత కూడా మన పల్లె పాటలు, జానపద కళలు, సంస్కృతి పట్ల ఆసక్తి పెంచుకోవాలని, మన మూలాలను, మన సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మీసాల రామన్న ను, పాలమూరు జానపద బృందం కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రచయిత, గాయకులు చీరల నాగేంద్రం, ఉందేకోటి కృష్ణయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.